రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే క్రిమినల్ కేసులు



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 186 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం 20- 11 - 2024 పేజీలు : 8



## రంగుల కోసం రూ.101కోట్లు ఖర్చు చేశారు

మండలి సమావేశాలకు హాజరైన పవన్

సచివాలయాలకు రంగులు వేసేందుకు, తొలగించేందుకు రూ.101 కోట్లు అని వెల్లడి

హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించారని వివరణ





డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు శాసనమండలి సమావేశాలకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాలకు రంగుల అంశంపై మండలిలో ఆయన సమాధానమిచ్చారు. గతంలో సచివాలయాలకు రంగులు వేసేందుకు, వేసిన రంగులు తొలగించేందుకు రూ.101.81 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. రంగులు వేసేందుకు రూ.49.8 కోట్లు... రంగులు తొలగించేందుకు 52.73 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు.

ఇతర కార్యాలయాలకు కూడా రంగులు వేశారని, ఆ ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయని పవన్ తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించి నిర్దేశిత రంగులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.

**కామన్ డంపింగ్ యార్డుల ఏర్పాటుకు చర్యలు** గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జవాబిచ్చారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు.

2లో

## తెలంగాణను అవమానించిన మోదీకి ఊడిగం చేస్తున్నారు: రేవంత్ రెడ్డి

కిషన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి

సికింద్రాబాద్ ప్రజలు గెలిపిస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీత

మూసీని బీజేపీ నేతలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్న



తెలంగాణను అవమానించిన ప్రధాని నరేంద్రమోదీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కిషన్ రెడ్డిని సికింద్రాబాద్ ప్రజలు రెండుసార్లు గెలిపిస్తే వారిని ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించిన బీజేపీ నేతలు మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తాము చక్కదిద్దుతున్నామన్నారు. మహిళలకు రూ.1 లక్ష మేర వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. వారిని లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

## అధికారం శాశ్వతం కాదు విడదల రజని

జైల్లో ఉన్న కోటిరెడ్డిని పరామర్శించిన విడదల రజని

అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపాటు

పథకం ప్రకారం వైసీపీ నేతలను జైలుకు పంపుతున్నారని విమర్శ





కర్నూలు పల్లె వెలుగు న్యూస్





2లో

## బియ్యం బ్లాక్ మార్కెట్‌కు..!

ఎండీయూ వాహనాల బరితెగింపు

జిల్లాలో పెట్రేగిపోతున్న రేషన్ మాఫియా

పేదలకు చిల్లర.. అక్రమార్కులకు కోట్ల ఆదాయం

పేదలకు కిలో బియ్యం రూ.10తో ఎర

గుట్టుచప్పుడు కాకుండా మిల్లర్ల మాయాజాలం

ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. జిల్లాలో చౌక దుకాణాలు 1233, ఎండీయూ వాహనాలు 409, తెల్లరేషన్‌కార్డులు 6,76,209 ఉన్నాయి.

ప్రతి ఎండీయూ వాహనానికి నెలకు రూ.21వేలు ప్రభుత్వం చెల్లిస్తోంది. ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు అందిస్తోంది. పేదలు రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం, ఇతర నిత్యావసరాలు తెచ్చుకోవడం కష్టమవుతుందంటూ గత వైసీపీ ప్రభుత్వం భారీ ఖర్చుతో ఎండీయూ (మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) వాహనాలను ఏర్పాటు చేసింది.





## ఉద్యోగాల జాతరకు రంగం సిద్ధం

ఏపీలో పెట్టుబడులు పెట్టే సంస్థలపై చర్చ

ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రోత్సాహకాలు

పరిశ్రమలకు అనుమతులు, భూకేటాయింపులకు ఆమోదం

అమరావతి పల్లె వెలుగు న్యూస్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్)కి సంబంధించి తొలి సమావేశం జరిగింది. ఏపీలో వివిధ సంస్థల పెట్టుబడుల ప్రతిపాదనలు, ఎంవోయూలు, ఒప్పందాల పురోగతి వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో జరిగిన వివిధ ఒప్పందాలను, వాటి ప్రస్తుత స్థితిగతులను కూడా సమీక్షించారు.

ఈ సమావేశంలో రూ,85 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. 33,966 వేల ఉద్యోగాలు కల్పించే 10 పరిశ్రమలకు అనుమతుల మంజూరు, భూ కేటాయింపులకు పచ్చజెండా ఊపారు.

-మిగతా2లో

## రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేనంత ఆనందం కనిపిస్తోంది

మంత్రి నాదెండ్ల మనోహర్

రాష్ట్రంలో రూ.418 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేశామన్న నాదెండ్ల

24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నామని వెల్లడి

పంట పొలాల్లో పండుగ వాతావరణం నెలకొందని వివరణ





రాష్ట్రంలోని రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేనంత ఆనందం కనిపిస్తోందని, పంట పొలాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఏపీ ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

2లో


## ఐక్యరాజ్యసమితిలో విజయసాయిరెడ్డి

ఐక్యరాజ్యసమితికి వెళ్లిన భారత బృందం

ఈనెల 23 వరకు జరగనున్న సెషన్

గాంధీ విగ్రహానికి విజయసాయి నివాళి

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఐక్యరాజ్యసమితి భద్రతామండలిని సందర్శించారు. ఐక్యరాజ్యసమితి 79వ సెషన్ కు వెళ్లిన భారత ప్రతినిధి బృందంలో విజయసాయిరెడ్డి కూడా ఉన్నారు. ఐక్యరాజ్యసమితికి వెళ్లిన సందర్భంగా జనరల్ అసెంబ్లీ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి విజయసాయి నివాళి అర్పించారు. ఈ నెల 23 వరకు ఈ సెషన్ జరగనుంది.



## ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ..

రాకెట్ వేగంతో తిరిగి వస్తా:

లగచర్ల నిందితుడు సురేశ్

లగచర్ల కేసులో ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయిన సురేశ్

పోలీసులు తీసుకెళుతుండగా మీడియాతో మాట్లాడిన సురేశ్

రైతుల పక్షాన పోరాడుతానని వ్యాఖ్య



ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ... మళ్లీ రాకెట్ వేగంతో తిరిగి వస్తానని లగచర్ల ఘటన కీలక నిందితుడు సురేశ్ అన్నాడు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఇటీవల కలెక్టర్, అధికారులపై రైతులు దాడి చేసిన వార్త సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. ఘటన జరిగిన నాటి నుంచి సురేశ్ పరారీలో ఉన్నాడు. అతను ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయాడు.పోలీసులు అతనిని స్టేషన్‌లోకి తీసుకువెళుతున్న సమయంలో మీడియా అతనిని కొద్ది దూరం వెంబడించింది. అతను మీడియాతో మాట్లాడే ప్రయత్నం చేయడంతో ఓ పోలీస్ అతనిని లోనికి లాక్కెళ్లాడు. పోలీస్ లోనికి లాక్కెళుతున్న సమయంలోనూ అతను వెనక్కి తిరిగి... "నేను ప్రశ్నించే గొంతుకను... మళ్లీ రాకెట్ వేగంతో తిరిగి వస్తా... రైతుల పక్షాన మళ్లీ పోరాడుతాను... ఖబడ్దార్ రేవంత్ రెడ్డీ" అన్నాడు. తెలంగాణ పల్లె వెలుగు న్యూస్

### సీఎం రేవంత్ రెడ్డి సభకు హాజరుకాని కాంగ్రెస్ ఎమ్మెల్యే





ప్రజాపాలన విజయోత్సవ సభకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గైర్హాజరు దొంతి మాధవరెడ్డి నివాసానికి సమీపంలోనే సభ రేవంత్ రెడ్డి గత సభలకు కూడా గైర్హాజరు

### విశాఖలో లా స్టూడెంట్ పై సామూహిక అత్యాచారం





ఎన్వీపీ లా కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్న బాధితురాలు సహచర విద్యార్థి వంశీతో స్నేహం చేసిన బాధితురాలు వంశీతో పాటు అతని ముగ్గురు స్నేహితులు సామూహిక అత్యాచారం

### ఏపీకి గేమ్ చేంజర్ పోలవరం ప్రాజెక్టు: సీఎం





ఏపీ అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన చంద్రబాబు ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు వంటివని వెల్లడి 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా

# చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం... ఉద్యోగాల జాతరకు రంగం సిద్ధం

1. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్ ప్లాంట్- రూ.61,780 కోట్లు (21 వేల ఉద్యోగాలు)
2. ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్- రూ.5,001 కోట్లు (1,495 ఉద్యోగాలు)
3. కల్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్- రూ.1,430 కోట్లు (565 ఉద్యోగాలు)
4. టాఫే ఫారేషియా ఇండియా లిమిటెడ్- రూ.76 కోట్లు (250 ఉద్యోగాలు)
5. ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్- రూ.3,798 కోట్లు (200 ఉద్యోగాలు
6. ఆజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్- రూ.1,046 కోట్లు ( 2,381 ఉద్యోగాలు)
7. డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్ పీ- రూ.50 కోట్లు (2 వేల ఉద్యోగాలు)
8. ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్- రూ.8,240 కోట్లు (4 వేల ఉద్యోగాలు)
9. గ్రీన్ కో సోలార్ ఐఆర్ఈపీ లిమిటెడ్- రూ.2 వేల కోట్లు (1,725 ఉద్యోగాలు)
10. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ రూ.1,662 కోట్లు (350 ఉద్యోగాలు)

ఆయా సంస్థలు ఇచ్చే ఉద్యోగాల సంఖ్యను బట్టి ప్రోత్సాహకాలు ఇవ్వాలని నేటి ఎస్ఐపీబీ సమావేశంలో నిర్ణయించారు. ఇటీవల ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగా ప్రోత్సాహకాలు ఉండనున్నాయి.

కాగా, ఎస్ఐపీబీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.

## బియ్యం బ్లాక్ మార్కెట్‌కు..!

వీటి ద్వారా రేషన్ బియ్యాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి అందిస్తున్నట్లు జగన్ ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకుంది. అంతా అది నిజమేనని ప్రజలు సంతోషపడ్డారు. కానీ ఆ వాహనాలు ఆ వీధిలో ఏదో ఒక చివర ఆపేసి సైరన్ కొడితే లబ్ధిదారులే సంచులు, రేషన్ కార్డులు చేతపట్టుకుని వాహనాల దగ్గరకి పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో ఎవరైనా ఇంట్లో లేకుంటే వారికి బియ్యం ఆ నెలకు అందే పరిస్థితి లేదు. వాహనం దగ్గరకు వచ్చిన కొంత మంది లబ్ధిదారులకు ఇచ్చామని అనిపించి మిగిలిన వాటిని నేరుగా నల్లబజారుకు తరలిస్తున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 20వ తేదీ లోపు తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున కుటుంబ సభ్యులు ఎంత మంది ఉంటే అంత బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. రేషన్‌కార్డుదారులకు కిలో రూ.10 చొప్పున డబ్బులు ఎర వేస్తున్నారు రేషన్ అక్రమార్కులు. లబ్ధిదారుల దగ్గర బియ్యాన్ని కిలో రూ.10 నుంచి రూ.15లు కొని వాటిని పాలిష్ పట్టించి కిలో రూ.25 నుంచి రూ.30లకు వ్యాపారులకు అమ్ముతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎండీయూ వాహనాలు వచ్చాక రేషన్ బియ్యం తరలింపు తేలికవడంతో 60శాతం ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. కిలో బియ్యం బహిరంగ మార్కెట్‌లో రూ.45 నుంచి రూ.55 వరకు ధర పలుకుతోంది. సాధారణ రకం బియ్యం అయితే రూ.35 నుంచి 40 వరకు ఉంది.

### రైస్ మిల్లర్ల కీలక పాత్ర

రేషన్ పంపిణీలో ఎండీయూ వాహనాలు కీలకం. గత వైసీపీ ప్రభుత్వం ఎండీయూ వాహనాలు ప్రవేశ పెట్టడానికి ముందు రేషన్ దుకాణాలు ఇళ్ల మధ్య ఉండడం, వాటి దగ్గరకు సరుకులు దింపే లారీలు మినహా మరి ఇతర వాహనం వచ్చినా రేషన్ సరుకులు నల్లబజారుకు తరలిస్తున్నారని ఇట్టే పసిగట్టి చుట్టుపక్కల వారు అధికారులకు సమాచారం అందించే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఏ అడ్డంకులు లేకుండా అధికారికంగానే రేషన్ బియ్యం ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ అక్రమార్కులు, అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. బియ్యం, అక్రమ రవాణాలో కొందరు మిల్లర్లే క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

గ్రామ స్థాయి నుంచే రేషన్ మాఫియా యథేచ్ఛగా సాగుతోంది. ప్రతి నెలా మొదటి తేదీలోపు సివిల్ సప్లైస్ గోదాముల ద్వారా నిర్దేశిత రేషన్ షాపులకు పీడీఎస్ బియ్యం సరఫరా అవుతోంది. అయితే స్టాక్‌ను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తు న్నారనీ ఫిర్యాదులు వెళ్లినా అధికారులు పట్టిం చుకోవడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం పేదలకోసమని భారీగా ఖర్చు చేస్తుంటే.. దానిని రేషన్ మాఫియా తమకు ఆదాయం వనరుగా మార్చుకుంది. రేషన్ మాఫియా చేసే దందాను పోలీసులు, రెవెన్యూ అధికారులు అనేకసార్లు పట్టుకుని కేసులు నమోదు చేసినా, జరిమానాలు విధించిన మళ్లీ అదే తరహా అక్రమ వ్యాపారానికి రేషన్ మాఫియా సిద్ధపడుతోంది.

# అవినీతిమయం ఆన్‌లైన్ పట్టాదార్ల చిట్టా!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 27,800 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి. 679 మండలాల్లో, కొత్త జిల్లాల ఏర్పాటుతో, 26 జిల్లాలలో ఇవి ఉన్నాయి. ఏదైనా ఒక గ్రామంలో సాగులో ఉన్న వ్యవసాయ భూమి ఎవరిదని అడిగితే ఒక ఆసామి పేరు వినిపిస్తుంది. మరి ఆ వ్యక్తినే మీరు "ఈ భూమి నీది అని ఎలా చెపుతున్నావు" అని అడిగితే నేను పట్టాదారునని ఆయన చెప్పగలడు. గ్రామీణ సమాజంలో 'భూమి పట్టా' అనే మాట సుపరిచితం. పట్టా అంటే ఒక అధికారి సంతకం పెట్టి, ముద్ర వేసి ఇచ్చిన ఒక కాగితం లేదా పుస్తకం.

ఒక గ్రామంలో ఉన్న పట్టాదార్ల వివరాలు ఎక్కడ వుంటాయి? ఏ రూపంలో, ఏ పేరుతో వుంటాయి? రైతు లేదా యజమాని వద్ద వున్న పత్రాలు ఏమిటి? ఆంధ్ర ప్రాంతంలో ఒక రెవిన్యూ గ్రామంలోని పట్టాదార్ల సమాచారం నమోదు చేసిన రికార్డు 10(1) ఎకౌంట్/ పద్దు. ఇది పట్టాదారులను ఖాతా నెంబర్ల వారీగా చూపిస్తుంది. ఈ ఖాతా నెంబరునే పట్టా నెంబర్ అంటారు. ఇక అండగల్ (ఆంధ్ర)/ ఫహానీ (తెలంగాణ)%-% ఒక వ్యవసాయిక సంవత్సరంలో భూమిపై జరుగుతున్న వ్యవసాయాన్ని రికార్డు చేసి చూపిస్తుంది.

స్థూలంగా భూమికి సంబంధించిన అన్ని లౌకిక వ్యవహారాలకు ఈ రెండు రికార్డులు అవసరం. వాటికోసం ప్రతిసారీ రైతులు కరణం ఇచ్చే నకలు కోసం ఆయన చుట్టూ తిరగవలసి వచ్చేది. ఇలా తిప్పలు పడకుండా రైతు చేతిలో శాశ్వత పట్టా రికార్డు ఉంచాలనుకున్నారు. ఇందుకోసం పట్టాదారు పాసు పుస్తకాల చట్టం తెచ్చారు. దీనిని రికార్డు ఆఫ్ రైట్స్ ఏక్ట్ అని, పొట్టి రూపంలో ఆర్ఓఆర్ (%=ూ=%) అనీ రెవిన్యూ వారు పిలుస్తారు. 1971లో ఈ చట్టం వచ్చినా 1989కి గాని అమలు చేసే నియమాలు రాలేదు. వ్యవసాయక రుణాలు వగైరా అవసరాలకు ఒక పుస్తకం, భూమి హక్కుల లావాదేవీలకు మరో పుస్తకం. మొదటిదాన్ని పాసు పుస్తకం (పీబీ), అని రెండదాన్ని టైటిల్ డీడ్ (టీడీ) అని అన్నారు. మొదటిదాని మీద తాశీల్దార్ సంతకం వుంటే, రెండవ దాని మీద రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా సబ్- కలెక్టర్ సంతకం, రాజముద్ర (సీల్) ఉంటాయి. పట్టాదారు పాస్ పుస్తకం రైతులందరికీ సుపరిచితమయ్యింది. అది వరకు పట్టాదారుల చిట్టాగా ఉన్న 10(1) ఎకౌంట్ స్థానంలో ఆర్ఓఆర్ చట్టం 1బి అనే రికార్డును ప్రవేశపట్టింది. ఆర్ఓఆర్ ప్రక్రియలో ముందు 1బి తయారవుతుంది. అందులో ఉన్న సమాచారమే రైతు చేతిలోని పీబీ/ టీడీ పుస్తకాలలో ఉంటుంది లేదా ఉండాలి. ఇప్పుడు పట్టాదారుల చిట్టా అంటే 1బీనే.

దాచేపల్లి సుబ్బారావుకు ఐదు ఎకరాల భూమి ఉంది. సుబ్బారావు వద్ద పీబీ/ టీడీలు ఉన్నాయి. అందులో రెండు ఎకరాలు అమ్మేశాడు. కొన్నవాడికి ఆ ప్రాప్తికి పాసు పుస్తకాలు రావాలి. అమ్మిన వాడి ఖాతాలో అది తగ్గాలి. అంటే ముందు 1బీ రికార్డ్‌లో, తదుపరి రైతు పాస్ పుస్తకంలో మార్పు చేసి కొన్నవాడికి పాస్ పుస్తకం ఇవ్వాలి. ఇందుకు అనుసరించ వలసిన పద్ధతిని ఆర్ఓఆర్ నియమాల్లో చెప్పారు. అంటే 1బీ రికార్డు నిరంతరంగా మారుతూ ఉంటుంది. ఈ ప్రక్రియ రెవిన్యూ శాఖలో వారికి ఒక ప్రధాన సంపాదన వనరు. భూమి మార్కెట్ విలువను బట్టి, 1బీ మార్పులకు రేటు వుంటుంది. 10(1) నుంచి 1బీకి రికార్డు రూపం మారింది గాని 'ముడుపుల చెల్లింపు' మారలేదు సరికదా వ్యవస్థీకృతమై బలపడింది. నెమ్మదిగా 1బీతో సంబంధం లేకుండా పాస్ పుస్తకాలలో మార్పిడి మొదలయ్యింది. ఆనక కొత్త పాస్ పుస్తకాలతో పాటు భూమి సాగడం కూడా మొదలయ్యింది. దొంగ పాస్ పుస్తకాలు అరికట్టాలని, కోనేరు రంగారావు కమిటీ చెప్పిందని, ప్రతి పాస్ పుస్తకంపైన యూనిక్ కోడ్ నెంబర్ వేయాలని అన్నారు. కోనేరు రంగారావు సిఫార్సులన్ని కోనేటిలో కలసిపోయాయి.

ఇది ఇలా సాగుతుండగా, భూమి రికార్డును డిజిటలైజ్ చేస్తే అది సర్వరోగనివారిణిగా పని చేస్తుందన్న కొత్త ఆలోచనలు మొదలైనాయి. కేంద్ర ప్రభుత్వం 1987 అప్‌డేషన్ ఆఫ్ లెండ్ రికార్డ్స్ (%ూ=ూడఖూ=%) పేరుతో ఒకటి, 1988 కంప్యూటరైజేషన్ ఆఫ్ లెండ్ రికార్డ్స్ (%జూ=%) పేరుతో మరొకటి రెండు ప్రోగ్రామ్స్ మొదలు పెట్టి, 2008కి వచ్చేసరికి రెండింటిని కలిపి నేషనల్ లెండ్ రికార్డ్స్ మోడరనైజేషన్ ప్రోగ్రామ్‌గా (%చీూ=వీూ%) పేరు మార్చింది. కాగితం మీద ఉన్న భూమి రికార్డును డిజిటల్ రికార్డుగా మార్చటం దీని లక్ష్యం. రైతుల చేతిలో వున్న భూమి రికార్డు, అప్పటికే 1బీ రికార్డును సరిచూసే పని ముందుగా చేయకుండానే ఆంధ్ర ప్రదేశ్‌లో 1బీ రికార్డును కంప్యూటర్‌లోకి ఎక్కించారు. అలా నమోదు చేసే సమయంలో లక్షన్నర తప్పులు. 2015 జూన్ నుండి ఈ డిజిటల్ లాండ్‌కు రికార్డుకు సాధికారిత కల్పించారు. వాటిని బ్యాంకులకు, రిజిస్ట్రేషన్ వంటి శాఖలకు అనుసంధానం చేశారు. 1బీ రికార్డు నిర్వహణ డిజిటల్ రూపంలోకి మారడంతో ఇప్పుడు రెప్పపాటులో 'రికార్డ్ టేంపరింగ్' సులువు అయ్యింది.

రొచ్చుపనుకు గ్రామానికి చెందిన 17 కొండ దొర ఆదివాసీ రైతు కుటుంబాల వద్ద పీబీ, టీడీ ఉన్నాయి. ఈ గ్రామం అనకాపల్లి జిల్లా, రావికమతం మండలం, కళ్యాణ లోవకు శివారు గ్రామం. వారికి ఈ నెల మొదటి వారంలో%-% తమకు చెందిన భూమి మరెవరి పేరునో మారిపోయిందని తెలిసింది. వారు లబోదిబోమంటూ నర్సిపట్టణం రెవెన్యూ డివిజన్‌కు పరిగెత్తారు. అనకాపల్లి జిల్లా, చీడికాడ మండలం, కొనాం రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 275, 287లలో ఉన్న మొత్తం విస్తీర్ణమే 17.78 ఎకరాలు కాగా, ఆన్‌లైన్ 1బీ 32.51 ఎకరాలకు పట్టాలు చూపిస్తుంది.

చేతి రాత రికార్డు ఐతే అక్కడ కొట్టివేత/ మార్పు జరిగిందని గుర్తించవచ్చు కాని కంప్యూటర్ స్క్రీన్ మీద పాత ఎంట్రీని డిలీట్ చేస్తే అంతకుముందు ఏమి ఉన్నదీ ఆనవాలు ఉండదు. ముందుగా ప్రింట్ తీసి పెట్టుకుంటే తప్ప. సిస్టమ్ మెమొరీలో ఈ మార్పు ఉంటుంది. కానీ సాధారణ ప్రజలకు ఆ 'హిస్టరీ' అందుబాటులో వుండదు.


సీతానగరంకు చెందిన ఆటో డ్రైవర్ కొండబాబుకు 70 సెంట్లు భూమి వుంది. ప్రతి ఏడాది దానిపై వడ్డీ లేని వ్యవసాయక బ్యాంక్ రుణం వస్తున్నది. "ఇప్పుడు గత ఏడాది అంత రుణం రాదు నీకు" అన్నాడు బ్యాంక్ మేనేజర్. ఎందుకంటే బ్యాంక్ కంప్యూటర్ సిస్టమ్‌తో లింకు అయిన 1బీలో ఇప్పుడు కొండబాబు భూమి కేవలం 30 సెంట్లు మాత్రమే. కొండ భూమి ఎవరికీ అమ్మలేదు. ఆయన చేతిలో వున్న పాసు పుస్తకాలను మేనేజరుకు చూపించాడు. "ఆన్‌లైన్‌లో మార్చుకొని రా" అన్నాడు మేనేజర్. ఒక చట్టం ద్వారా రైతు చేతిలో పెట్టిన పీబీ, టీడీలకు ఇప్పుడు దమ్మిడీ విలువ లేదు. ఒక దశలో నోషనల్ ఖాతా నెంబర్లు, సర్వే సబ్ డివిజన్ నెంబర్లతో కొత్త ఖాతాలు ఇవ్వవచ్చని బుర్ర తక్కువ ఆదేశాలు ఇచ్చారు. దాంతో మన రాష్ట్రంలో ఆన్‌లైన్ 1బీ ఎంట్రీలు లక్షలలో పెరిగిపోయి, వ్యవసాయ భూమి ఆంజనేయుని వాలంలా పెరిగిపోవడం, మొత్తం రెవిన్యూ పాలనా వ్యవస్థ కుప్పకూలడం మొదలయ్యింది.

పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగి కూడా కాని కంప్యూటర్ ఆపరేటర్ ఏసీ గదిలో కూర్చుని భూమి రికార్డును మార్చేస్తే బాధితుడు ఏం చెయ్యాలి? ఆర్ఓఆర్ చట్టం ప్రకారం ఆర్‌డీఓ వద్ద అప్పీల్ చేసుకోవాలి. ఆ తర్వాత జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్, ఆ పిదప హైకోర్ట్ ముందు రెండవ రివిజన్. ఇలా ఒక్క మౌస్ క్లిక్‌తో మీ బతుకును అతలాకుతలం చేసేయవచ్చు.

జూలై 2, 2016న విశాఖపట్టణంలో 'ఆన్‌లైన్ భూమి రికార్డులు- ప్రజల హక్కులు' పేరుతో పబ్లిక్ హియరింగ్ జరిగింది. అందులో ముగ్గురు విశ్రాంత సీనియర్ ఐయ్యేఎస్ అధికారులు%-% శ్రీ ఇఎఎస్ శర్మ, చాయ రతన్, టి. గోపాల రావు పాల్గొని రోజంతా కేసులు విన్నారు. ప్రభుత్వానికి తమ సూచనలతో నివేదిక ఇచ్చారు. అందులో ఒకటి ఆన్‌లైన్ రికార్డుతో బాటు, ఆఫ్‌లైన్ చేతిరాత రికార్డ్ కూడా తప్పనిసరిగా ఉండాలి. సమస్యకు పరిష్కారం ఏమిటి? 2015 నుంచి ఇప్పటివరకు ఆన్‌లైన్ భూమి రికార్డు వచ్చి పదేళ్లు కావస్తున్నది. అది ఎలా పని చేస్తున్నదీ, రైతులు దాని గురించి ఏమనుకుంటున్నదీ తెలుసుకోవడానికి ప్రభుత్వం ఏ మాత్రం ఆసక్తి చూపిన దాఖలాల్లేవు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులలో 80శాతం భూమికి సంబంధించినవే ఉంటున్నాయని ఈ మధ్య రెవిన్యూ మంత్రి చెప్పారు. మరి అందులో ఈ ఆన్‌లైన్ భూమి రికార్డు వ్యవస్థ శకుని పాత్ర ఎంత ఉన్నదో ప్రభుత్వం తెలుసుకుంటున్నదా?

పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగి కూడా కాని కంప్యూటర్ ఆపరేటర్ ఏసీ గదిలో కూర్చుని భూమి రికార్డును మార్చేస్తే బాధితుడు ఏం చెయ్యాలి? ఆర్ఓఆర్ చట్టం ప్రకారం ఆర్‌డీఓ వద్ద అప్పీల్ చేసుకోవాలి. ఆ తర్వాత జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్, ఆ పిదప హైకోర్ట్ ముందు రెండవ రివిజన్. ఇలా ఒక్క మౌస్ క్లిక్‌తో బతుకును అతలాకుతలం చేసేయవచ్చు.

## అవసాన దశలో గ్రంథాలయాలు!



ఉభయ తెలుగు రాష్ట్రాలలోని గ్రంథాలయాల పరిస్థితి చూస్తుంటే అవి అవసాన దశలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. గ్రంథలయాలు శాశ్వతంగా మూతపడే అవకాశం కూడా ఉంది. వేలాది కోట్ల రూపాయల విలువైన గ్రంథాలయ భవనాలు, గ్రంథాలు, ఫర్నిచర్ ఇతర వస్తువులు నిస్తేజంగా పడియున్నాయి. కొంతమంది పెద్దలు తమ ఆస్తిని తమ సంతానంతో సమానంగా గ్రంథాలయాలకూ పంచారు అనే విషయం జగద్వితం.

1984లో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత రూ.2 కిలో బియ్యం ప్రచారం నిమిత్తం మండలానికి ఒక గ్రంథాలయం స్థాపించారు. భవనాలు కూడా నిర్మించారు. ఆ విధంగా గ్రంథాలయాల సంఖ్య పెరిగి కొంతవరకు సీఎల్ఎస్ఎస్సీ, బీఎల్ఎస్సీ పాసైన నిరుద్యోగులకు భుక్తి కల్పించారు. ఆ కాలంలో గ్రంథాలయాలకు మంచి ఊపు వచ్చింది.

గ్రంథాలయ ఉద్యోగుల జీతభత్యాలు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉండేవిధంగా 1970వ దశకంలో ముఖ్యమంత్రి వెంగళరావు ఏర్పాటు చేసియున్నారు. అప్పటి వరకు గ్రంథాలయ సెస్సు, ప్రభుత్వ గ్రాంటు మీదే ఆధారపడి గ్రంథాలయాలు, వాటి సిబ్బంది ఆధారపడి ఉండేవారు.

సుమారు 15 నుండి 20 సంవత్సరాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రంథాలయ సెస్సును జిల్లా గ్రంథాలయాలకు జమచేయడం లేదు. కేవలం ప్రభుత్వం ఇచ్చే గ్రాంటుమీదే ఉద్యోగస్థులు, పెన్షనర్స్ బ్రతుకుతున్నారు. మరో ఆదాయం లేదు.

గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో నేడు రూ. 1000 కోట్ల గ్రంథాలయ సెస్ బకాయిలు పేరుకొనిపోయినవి. ఖమ్మం, నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ వంటి నగరాలు గ్రంథాలయాల సెస్‌ను ఆయా జిల్లాల సంస్థలకు జమచేయడం లేదు.

# రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేనంత ఆనందం కనిపిస్తోంది

ఇప్పటి వరకూ రాష్ట్రంలో రూ.418.75 కోట్ల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు.

గతంలో ఎప్పుడెప్పుడా నగదు జమ పడేది అని ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై పటిష్ట ప్రణాళిక అమలు చేస్తోందని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ విధానాల పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల తెలిపారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు అకౌంట్లోకి జమ అవడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందని రైతులు చెబుతున్నారని వెల్లడించారు.

"రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మొత్తం 617 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 24,051 మంది రైతుల నుంచి 1,81,988 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పటివరకు రూ.418.75 కోట్ల ధాన్యం కొనుగోలు చేశాం.

ఇందులో రూ.391.50 కోట్ల మేర చెల్లింపులు జరిపాం. 24 గంటల్లోపు రూ.281.30 కోట్లు రైతులు ఖాతాలో జమ చేశాం. మిగిలిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో రూ.10.20 కోట్ల నగదు జమ చేశాం.

ధాన్యాన్ని ఎప్పుడు ఎక్కడ అమ్ముకోవాలో రైతులే నిర్ణయించుకునేలా కూటమి ప్రభుత్వం వాట్సాప్ చాట్‌బోర్డ్‌ని ప్రవేశపెట్టింది. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మొబైల్ ఫోన్ ద్వారా ప్రత్యేక వాయిస్ సేవలందిస్తున్నాం. గోతాల సరఫరా నుంచి రవాణా వరకు అన్ని విధానాలను మా ప్రభుత్వం సులభతరం చేసింది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.

## రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు

చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు.

గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## అధికారం శాశ్వతం కాదు విడదల రజని

అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని అన్నారు. నరసరావుపేట జైల్లో ఉన్న వైసీపీ నేత సింగారెడ్డి కోటిరెడ్డిని ఈరోజు రజని పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

75 ఏళ్ల కోటిరెడ్డి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తే ఆయనపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపారని రజని అన్నారు. అధికారులను కోటిరెడ్డి కొట్టినట్టు, కులం పేరుతో దూషించినట్టు అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు.

ఒక నాయకుడు ఫోన్ చేస్తే అక్రమ కేసు బనాయించారని దుయ్యబట్టారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని రాజకీయ నాయకులు, పోలీసులు గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. పక్కా పథకం ప్రకారం వైసీపీ నేతలను జైలుకు పంపుతున్నారని అన్నారు.

రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట మహిళలపై దారుణాలు జరుగుతున్నాయని రజని చెప్పారు. మహిళలపై జరుగుతున్న దాడులపై దృష్టి పెట్టకుండా వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు.

## రెండో రాజధాని స్థాయికి చేరువైన వరంగల్



వరంగల్! కాకతీయుల రాజధానిగా ప్రసిద్ధికెక్కిన ప్రాంతం. ధిక్కార సంస్కృతికి ప్రతీకగా నిలిచిన నేల. పోతన కాలం నుంచీ మొదలుకొని సమ్మక్క సారలమ్మ సాలులో, రాణి రుద్రమ ధీరత్వంతో, దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మల పోరాట పటిమతో, ప్రజాకవి కాళోజీ అడుగుజాడల్లో ప్రశ్నించడమే పరమావధిగా వర్ధిల్లిన నేల. ఇప్పుడు వరంగల్ తన ప్రశస్తి మరింత ఇనుమడించే బాటలో అడుగులు వేస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఈ నగరం తెలంగాణ రెండో రాజధానిగా ఎదుగుతున్నది. గత దశాబ్ద కాలపు చీకటి రోజులను మరిచి అభివృద్ధి పథంలోకి అడుగేస్తున్నది.

చరిత్ర అవలోకనం, సంస్కృతి పరిరక్షణ చర్యలు, అభివృద్ధి చర్యలలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ముందుతరాలకు ఉపయోగపడే రీతిలో మౌలిక వనరులను మలచుకోవడం... ఈ చర్యలన్నింటినీ ఇప్పటి ప్రభుత్వం సమగ్రంగా చేపడుతున్నది. కాకతీయుల కాలం నాటి సేద్యపు నీటి వనరుల పరిరక్షణ యజ్ఞాన్ని తనదైన శైలిలో రేవంతన్న సర్కారు ముందుకు తీసుకుపోతున్నది. అభివృద్ధి రంగంలో వరంగల్‌ను ముందువరుసలో నిలిపే చర్యలు చేపడుతున్నది. ఒక ప్రాంతం సమగ్ర ప్రగతిని సాధించాలంటే%-% విద్య, వైద్యం, ఉపాధి రంగం, రహదారులు, రవాణా వ్యవస్థ ఇవన్నీ మెరుగుపడాలి. ఈ లక్ష్యాన్ని ఆచరణలో వాస్తవికం చేసి, తద్వారా వరంగల్‌ను ప్రగతి పథంలో ఆశించిన స్థాయికి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నడుం కట్టింది. ఇందులో భాగంగానే ఇవ్వాళ వరంగల్‌లో ప్రజాకవి కాళోజీ కళాక్షేత్రం ఆరంభం అవుతున్నది. ఈ కళాక్షేత్రాన్ని ప్రారంభించడం ద్వారా పద్మవిభూషణ్ కాళోజీకి ఘనమైన రీతిలో నివాళులర్పిస్తున్నది ప్రభుత్వం. రాజకీయ రంగానికి వరంగల్ చేస్తున్న సేవలను ప్రస్ఫుటం చేసే ఈ ఆవిష్కరణతో ఈ నగరం తెలంగాణలో తనదైన స్థానాన్ని నిలుపుకోనున్నది.

అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ. పథకాలు, ఆ పథకాల ఆచరణకు వేసే ప్రణాళికలు, ఆ ప్రణాళికలకు క్రియాశీలమైన రీతిలో దారులూ వేసినప్పుడే ఒక ప్రాంత సమగ్రాభివృద్ధి సవ్యంగా జరుగుతుంది. కళలకు, సంస్కృతికి ప్రతీక అయిన వరంగల్ తెలంగాణలోని ప్రముఖ విద్యాకేంద్రంగా విలసిల్లుతూ వచ్చింది. వరంగల్ ప్రాధాన్యతను ఇక్కడి ప్రతిష్టాత్మక జాతీయ శాస్త్ర సాంకేతిక విషయాల సంస్థ (నిట్) జాతీయ స్థాయిలో నిలబెడుతున్నది. అలాగే ఇక్కడి కాకతీయ విశ్వవిద్యాలయం, వైద్య విద్యాసంస్థలు, ఉపాధి రంగంలో అవకాశాలను విస్తరింపజేసే పరిశ్రమలు, నైపుణ్య సంస్థలు వరంగల్‌ను తెలంగాణ పటంలో ప్రముఖంగా ఉంచుతున్నాయి. ఇలాంటి వరంగల్ నగరం ఒక దశాబ్ద కాలంగా గత ప్రభుత్వ అలసత్వం వలన వెనుకపట్టు పట్టి దీనస్థితికి నెట్టి వేయబడింది. అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని చెబుతూనే వాటికి సంబంధించిన పనులను క్రియాశీలమైన రీతిలో అమలుపర్చకపోవడం వల్ల ఈ నగరం ఒక దశాబ్దం వెనుకబడ్డది. ఈ నగర ప్రాముఖ్యతను తగ్గించే రీతిలో వరంగల్‌ను ఆరు జిల్లాలుగా విభజించిన అప్పటి పాలకులు ఇక్కడి అభివృద్ధిని కనీసం పట్టించుకోలేదు.

పదేళ్లు గడిచిన తరువాత వరంగల్ నగరంలో నేడు ఒక కదలిక వచ్చింది. అభివృద్ధిని పరమావధిగా ఎంచుకున్న సర్కారు చేపడుతున్న చర్యలతో నగర పౌరుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటిదాకా అరకొర పనులతో అసంపూర్ణంగా ఉన్న కాళోజీ కళాక్షేత్రం నేడు సమగ్రతను సంతరించుకున్నది. కాళోజీ తరహా ప్రజల పక్షాన నిలిచే ఆవేదనలకు ఇప్పుడొక జవాబు దొరకబోతున్నది. సమాజం ముందుకు వెళ్లే దశలో ఎదురైన అవాంతరాలను తన మనాదిగా భావిస్తూ 'నా గొడవ'లో అక్షరీకరించిన కాళోజీ భావనలకు సమాధానం దొరికే ప్రయత్నాలకు అంకురార్పణ జరుగుతున్నది.

ఆశించిన రవాణా సౌకర్యాలు లేక అంతర్జాతీయ వాణిజ్య రంగానికి ఉత్పత్తులను చేరవేయడంలో ఆపసోపాలు పడిన వరంగల్‌కు ఎయిర్ పోర్టు సదుపాయం కలుగుతున్నది. మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తయ్యే అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను తరలించేందుకు అనువైన రీతిలో ఈ విమాన రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానున్నది. ఎయిర్ పోర్టు కోసం భూ సేకరణ ఉత్తర్వులు నవంబర్ 17న జారీ అయ్యాయి. ఈ ఎయిర్ పోర్టు వాణిజ్య ప్రపంచంలో వరంగల్‌కు స్థానం కల్పించడంతో పాటు ఇక్కడ లభించిన విద్య ఊతంగా సాంకేతికంగా తమ ప్రతిభను చాటుకుంటున్న కొత్త తరాలకు ప్రపంచ దేశాల్లో విస్తరించగలిగే అవకాశాలను మెరుగుపరచనున్నది.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ డాక్టర్. యన్.యం.డి. ఫయాజ్ కి అభినందనలు.




నంద్యాల జిల్లా  నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్  బ్యూరో) 15 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమాలు, బ్లడ్ డొనేషన్, నిరుపేద వివాహాలకు బీరువాలు, బియ్యం, నిత్యవసర సరుకులు అందించడంతో పాటు, 2020లో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో బంధువులు కూడా వెళ్ళని ఇళ్లకు వెళ్లి, వారికి కావలసిన మెడిసిన్స్, కూరగాయలు, నిత్యవసర సరుకులు అందించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ( యూపీ) ప్రాంతానికి చెందిన చాలా మందికి పిండి పదార్థాలు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించి, 2022లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారు నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పదవిని ప్రదానం చేశారు. ఆ తర్వాత, 2023లో రాయలసీమ జోన్ ఇంచార్జ్‌గా నియమించారు. అనుకోకుండా వచ్చిన ఈ గుర్తింపు ఆయన చేసే మంచి కార్యక్రమాలకు ఫలితం. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వారు 17/11/2024న చెన్నైలోని వెస్టిన్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో, అమెరికన్ యూనివర్సిటీ (యు ఎస్ ఏ) వారు ప్రదానం చేసిన డాక్టరేట్‌ను అందజేశారు.

# శ్రీశైలం లో వైభవంగా స్వర్ణరథోత్సవం



శ్రీశైలం . నవంబర్ 19.పల్లె వెలుగు న్యూస్  శ్రీశైలం ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని  మంగళవారం శ్రీస్వామి అమ్మవార్లకు వైభవంగా స్వర్ణరథోత్సవం నిర్వహించారు.ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.

అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. ఆలయమహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధులగుండా ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.

సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్.  చంద్రశేఖర ఆజాద్, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.అదేవిధంగా నాలుగు మాడవీధులలో కూడా భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.



# ఇందిరా గాంధీ 107వ జయంతి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 19 .పల్లె వెలుగు న్యూస్  :ఇందిరా గాంధీ 107వ జయంతి శుభ సందర్భంగా ఆమె చిత్రపటానికి నంద్యాల టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య పూలమాల ఆమె భారతదేశానికి చేసిన సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి సూపర్ టు వాసు నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పుల్లయ్య ,సలాం ,ఆమోద్ ,బండి ఆత్మకూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం , శేఖరు నరసింహులు రవి ప్రసాదు మరదలకు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి జయప్రదం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశాన్ని 18 సంవత్సరాల ప్రధానమంత్రిగా వారి తండ్రి జవహరాలు నెహ్రు వెంట జైలుకు పోవడం జరిగింది.బంగారు ఆభరణాలు రద్దు చేయడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు కల్పించడం జరిగింది నేటి తరం వారు కూడా గుర్తు ఉండేటట్టు భారతదేశంలో మందిరం ఇల్లు నామకరణం చేయడం జరిగింది .ఇందిరా గాంధీ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ నెలకొల్పడం జరిగింది నేటి ప్రధానమంత్రి మోడీ ఆ యొక్క ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడము వ్యతిరేకిస్తున్నాం ఏ ప్రధానమంత్రి అయినా గాని భారతదేశాన్ని ముందుకు తీసుకు పోవడంలో ముందు ఉండడం జరిగింది.ఈ ప్రధానమంత్రి భారతదేశాన్ని 20 సంవత్సరాలు నేడు మణిపూర్ అల్లర్లు జరుగుతున్న కూడా అక్కడ ఉన్న బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీది ఎక్కినట్లు ఉండి ప్రజలు భావిస్తున్నారు కానీ మా యువ నాయకుడు రాహుల్ గాంధీ పాదయాత్రలో మనిపూరికి పోయి అక్కడ ఉన్న ప్రజలను ఓదార్చి వారికి ధైర్యం ఇస్తూ మేమున్నాము మేము మీకు అండగా ఉంటాము ప్రభుత్వం బాగానే మణిపూర్ కు న్యాయం చేస్తామని తెలియజేయడం జరిగింది.ఇందిరా గాంధీ ని సొంత సెక్యూరిటీ లే బలి తీసుకురావడం జరిగింది సూటిగా ప్రశ్నిస్తున్నాం మా కాంగ్రెస్ నాయకుడు భారతదేశం కోసం స్వతంత్రం కోసం బలి అవ్వడం జరిగింది మీ పార్టీ నాయకులు ఎవరైనా బలి అయ్యారా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం అన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం - కాంగ్రెస్ తోనే సాధ్యం

## -జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 19 .పల్లె వెలుగు న్యూస్ ):ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలన్నా,ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరియాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమని

కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.మంగళవారం పాణ్యం నియోజకవర్గ కల్లూరు నంద్యాల చెక్ పోస్ట్ దామోద సంజీవయ్య భవనంలో 16 వార్డులో కార్పొరేషన్ సమన్వయకర్త జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీ నరసింహ యాదవ్ పాల్గొని స్వర్గీయ ఇందిరమ్మ 107 వ జయంతిని ఇంద్రమ్మ విగ్రహానికి  పూలమాలవేసి కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరమ్మ  చరిత్ర కారిని, చరితార్తురాలు అని కీర్తించారు.

ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామిక,లౌకిక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి 7 సంవత్సరాలు జాతీయ అధ్యక్షురాలిగా సేవలందించి పార్టీని పటిష్టం,విస్తృతం చేశారన్నారు.

ఖ ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి 16 సంవత్సరాలు ప్రధానిగా సేవలందించారు.ఇందిరమ్మ గొప్ప పరిపాలనా దక్షురాలు. గరీభీ హటావో,20 సూత్రాల కార్యక్రమం అమలు,బ్యాంకుల జాతీయీకరణ,రాజభరణాల రద్దు,హరిత విప్లవం,పేదలకు భూముల పంపిణీ, డ్వాక్రా పథకం అమలు,యస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ అమలు,బంగ్లా దేశ్ విముక్తి ఇందిరమ్మ పరిపాలనా దక్షతకు మచ్చుతునకలు. బంగ్లా దేశ విముక్తి సందర్భంగా బీజేపీ అగ్ర నాయకులు వాజ్ పాయ్ ఇందిరమ్మ ను దుర్గామాత గా అభివర్ణించారు.

దేశ సమైక్యత,సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఆత్మ బలిదానం చేసిన అమరజీవి ఇందిరమ్మ అని లక్ష్మీ నరసింహ యాదవ్ కొనియాడారు.ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ బాట లాంటి అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాయి.ప్రస్తుతం కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి,రాష్ట్రం లో వైకాపా,టిడిపి కూటమి ప్రభుత్వాలు ఇందిరమ్మ బాట నుండి పక్కకు తొలగి ప్రజా కంటక పాలన చేస్తున్నాయ్.

మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, ఇంటింటా



సౌభాగ్యం వెల్లివిరియాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని,అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి రావాలని,అందుకు ప్రతిఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని లక్ష్మీ నరసింహ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిసిసి మెంబర్  జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పఠాన్ అబూ ఖాన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జాకీర్ హుస్సేన్ డిసిసి ఉపాధ్యక్షులు రమణ కల్లూరు మండల అధ్యక్షులు చెన్నయ్య మధు శీను అమర్ జిల్లా కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బేతల్ చర్చిలో జరుగుతున్న ఆర్థిక అరాచక అవినీతినిఅరికట్టాలి -సిపిఐ

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 19 .పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్  లో ఉన్న బేతల్ చర్చిలో మత బోధకుడు జి. టైటాన్స్ విజయ్ కుమార్. ఫేక్ సొసైటీ ద్వారా అనుమతులు  తెచ్చుకుని కోట్లాది రూపాయలు డబ్బులు అవినీతి అరాచకాలు పాల్పడుతున్నారని ఇతనిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి ఆర్థిక అరాచక అవినీతిని అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్.  సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్  లో ఉన్న బేతల్ చర్చిలో సంఘ సేవకుడిగా చెప్పుకుంటున్న.జి టైటాన్స్ విజయ్ కుమార్ %ం/శీ% సుబ్బరాయుడు. (కన్వేటర్ క్రిస్టియన్) కనీసం చర్చికి రాకుండా సెయింట్ జాన్ స్కూల్ నడుపుకుంటూ రాయలసీమ కోఆర్డినేటర్ గా బేతల్ చర్చి  ఎకౌంటు హోల్డర్ గా తన తోటి హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ఉద్యోగి వి వంశీని. అకౌంట్ హోల్డర్ గా పెట్టుకుని చర్చికి వచ్చే కానుకలు కోట్లాది రూపాయలు డ్రా చేసుకొని వాటాలు పంచుకుంటూ వాడుకుంటున్నారని వీటిపై ప్రశ్నించే సంఘ సేవకులను వారి కుటుంబ సభ్యులపై పోలీసు వారితో తప్పుడు కేసులు పెట్టించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.బేతల్ చర్చిలో వందలాదిమంది ప్రార్థనలకు వచ్చినప్పుడు కానుకలు ఇస్తుంటారని ఇతర ప్రాంతాల నుండి కూడా చర్చికి కోట్లాది రూపాయలు కానుకలుస్తుంటాయని వాటికి లెక్క పక్కలు లేకుండా  వాడుకుంటున్నారని వీటిపై జిల్లా ఉన్నత అధికారాలు జరుగుతున్న ఆర్థిక అ రాచకాన్ని అరికట్టి సమగ్ర విచారణ జరిపించి చర్చి డబ్బును భద్రత కల్పించాలని



లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామనిపై నాయకులు తెలిపారు.

# రాష్టస్థాయి పతకాలు సాధించిన నంద్యాల కరాటే క్రీడాకారులు



## రామసాయివర్ధిని -అభినందించిన డాక్టర్ రవి కృష్ణ

## -విజేతలుగా నిలిచిన హరిప్రియ, వేణు, జయవర్ధన్,

నంద్యాల బ్యూరో. నవంబర్ 19 .పల్లె వెలుగు న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కరాటే సంఘం ఆధ్వర్యంలో విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో గత ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల క్రీడాకారులు నలుగురు పతకాలు సాధించారు.రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను,శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నవీన్ లను క్రీడా సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జీత్ కునేడో కరాటే సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అభినందించారు.శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు హరిప్రియ, వేణు కుమార్ వెండి పతకాలు, జయవర్ధన్ కాంస్య పతకం, చైతన్య పాఠశాల కు చెందిన రామ సాయి వర్ధిని కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చిన్నారులు కరాటేలో శిక్షణ పొందడం అభినందనీయమని, ఇది స్వీయ రక్షణకు ఉపయోగపడే క్రీడ అని ఆత్మస్థైర్యం,ఆత్మవిశ్వాసం ఇనుమడింప చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు సాయిరామ కృష్ణయ్య, విజయ్ కుమార్, రమేష్, కరాటే మాస్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి జి హై స్కూల్ నందు కస్టమర్ క్లబ్ వారి వినియోగదారుల అవగాహన సదస్సు..

నంద్యాల జిల్లా :-నవంబర్ 19 .పల్లె వెలుగు న్యూస్ మంగళవారం 19వ తేదీ ఉదయం 10 గంటలకు నంద్యాలలో స్థానిక ఎస్పీజీ హై స్కూల్ నందు కన్స్యూమర్ క్లబ్ వారి వినియోగదారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ శ్రీమతి అనిత ఎస్ పి జి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి జీవ లత  వినియోగదారుల సంఘం అధ్యక్షుడు అమిర్ భాష  ఫోరం సభ్యుడు గుబ్బ రజనీకాంత్ పాల్గొన్నారు. తూనికల కొలతల ఇన్స్పెక్టర్ అనిత మాట్లాడుతూ తూనికల కొలతలలో జరిగే మోసల గురించి విపులంగా తెలియజేశారు తూ కములు ,కొలతలు పరికరాలు తీసుకొని వచ్చి విద్యార్థులకుఅవగాహనకల్పించారు కంపెనీ ప్యాకెట్స్ మీద ఎంఆర్పి రేటు మరియు మ్యానుఫ్యాక్చరింగ్ డేట్





మరియు ఎక్స్పైస్ డేట్ మరియు ఎఫ్ఎస్ఎస్ కోడ్ మరియు కస్టమర్ కేర్ నెంబర్ గల ఉత్పత్తులను వినియోగించాలి. ఈ కార్యక్రమానికి స్కూలు ఉపాధ్యాయులు తూనికల కొలతల టెక్నీషియన్ శ్రీరాములు పాల్గొన్నారు.

# యూనియన్లకు అతీతంగా జాప్ 32వ వార్షికోత్సవం వేడుకల్లో రోగులకు పండ్లు పంపిణీ

నంద్యాల జిల్లా:-నవంబర్ 19పల్లె వెలుగు న్యూస్ నంద్యాల నవంబర్ 19 స్థానిక పట్టణంలో జాప్ జర్నలిస్ట్ యూనియన్ 32వ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తు.జాప్ నంద్యాల జిల్లా కన్వీనర్ బి.దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.పి. జమాల్ భాషా ఆధ్వర్యంలో 32 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 200 మంది బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు.32వ వార్షికోత్సవ వేడుకల్లో యూనియన్ లకు అతీతంగా పలువురు జర్నలిస్టులు పాల్గొని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం జాప్ నాయకులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తు ఎన్నో పోరాటాలు చేస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టిందని కొనియాడారు. రాష్ట్రంలో రెండవ అతిపెద్ద యూనియన్ గా నిలిచిన జాప్.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు మంజూరులో ఎంతో కృషి చేసిందని తెలిపారు.త్వరలో నంద్యాల జిల్లా మహాసభ ఏర్పాటుచేసి జిల్లా కమిటీలను ఎందుకు ఎన్నుకున్నేందుకు సన్నద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు,ముస్తఫా, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నంద్యాల ట్రెజరర్ జాషువా యలనాటి,మరియు మన తెలుగు దినపత్రిక పాత్రికేయుడు ముసుగు రాజు

శివకుమార్ రెడ్డి, గగాధర్ రెడ్డి, గౌరీనాథ్ రెడ్డి,నాగవర్ధన్ రెడ్డి, ప్రకాష్,రసూల్ బాషా, రాజు, సురేష్, నాగరాజు, కిరణ్ కుమార్ లతో పాటు పలువురు జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.





# కురుబ కార్తిక వన భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



.పల్లె వెలుగు న్యూస్  ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కె రంగస్వామి అధ్యక్షతన నిర్వహిస్తున్న కురుబ కార్తిక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కురవ సంఘం జిల్లా కార్యదర్శి కె. పాపారాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గడివేముల విలేకరులు సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కురువపాపారాయుడు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన ఆదివారం నాడు ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రం లో పెదపాడు రోడ్డులో ఉన్న శ్రీ బీర లింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక మాసం పురస్కార భాగంలో కురవ సంఘం కార్తిక వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వన భోజన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సవితమ్మ, అనంతపురం ఎంపీ పార్థసారథి, కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ వనభజన కార్యక్రమానికి ముందు ఉదయం 10 గంటలకు ఉసిరి వృక్ష పూజా కార్యక్రమం తదనంతరం జిల్లా కురవ సంఘం కు ఎనలేని సేవలు అందించి కీర్తిశేషులైనా డాక్టర్ పుల్లన్నకు కురువ కులస్తులు మరియు కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులతో నివాళులు అర్పించి సమావేశము నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత కార్యక్రమానికి వచ్చిన చిన్నారులచే ఆట పాటల పోటీలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కురువ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమానికి జిల్లాలోని నలుమూల నుండి కురుబ కులస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని కురబల ఐక్యతను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బేతంచెర్లమండల టిడిపి సభ్యత్వ సమీక్షా సమావేశం.





**హాజరైన డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.**
**బేతంచెర్ల ప్రభుత్వ ఆస్పత్రికి 15 పడక మంచాలు బ్రెడ్లు ఉచిత అందించిన యువనేత కోట్ల.**

బేతంచెర్ల నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణం లోని ఆర్ బి గెస్ట్ హౌస్ లో బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య అధ్యక్షతన బేతంచెర్ల మండల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సభ్యత్వ సమీక్షా సమావేశనికి డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో నంద్యాల జిల్లా రెండవ స్థానం లో ఉన్నదని, నంద్యాల జిల్లాలో డోన్ నియోజక వర్గం మొదటి స్థానంలోఉన్నదని ఇందులో బేతంచెర్ల మండలం సభ్యత్వము 20 వేలు అని, సభ్యత్వ నమోదులో బేతంచెర్ల మండలం డోన్ నియోజక వర్గంలో, ప్రథమ స్థానంలో నిలిచిందని, బేతంచెర్ల మండల బూత్ మరియు వార్డు ఇంచార్జీలను నాయకులనుఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బేతంచెర్ల టిడిపినాయకులను, టిడిపి కార్యకర్తలను సంతోషంతో అభినందించారు. అనంతరం ఎంఎల్ఏ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. అలాగే బేతంచెర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో, రోగులకు పడక మంచాలు, బ్రెడ్లు కొరత ఉన్నదని తెలుసుకున్న టిడిపి యువ నేత కోట్ల రాఘవేంద్రా రెడ్డి మంగళవారం నాడు, ఆస్పత్రి డాక్టర్లు,ఆస్పత్రి సిబ్బంది సమక్షంలో 15 పడక మంచాలతో పాటు, 15 బ్రెడ్లు,15 సెలెన్ స్థాండ్లు ఉచితంగా అందించిన యువనాయకుడు కోట్ల రాఘవేంద్రారెడ్డిని ఎంఎల్ఏ అభినందిస్తూ,ఆకొత్తపడకల రూమును, లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, బి.



సోమశేఖర్ రెడ్డి, బుగ్గన ఆనంద రెడ్డి, భీమేశ్వర రెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి,టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్,ఉన్నం చంద్ర శేఖర్,రామనాధం, రూబెన్, మేకల నాగరాజు, గూటం శివ మరియు పట్టణ,వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్త్లలు, మండల స్థాయి అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి ప్రజలు సహకరించాలి







**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

పాములపాడు నవంబరు 19 పల్లె వెలుగు న్యూస్ జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కోరారు. మంగళవారం పాములపాడు మండలంలోని 340 సి జాతీయ రహదారి (కర్నూలు నుండి దోర్నాల) నిర్మాణ పనులను జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, జాతీయ రహదారుల అధికారుల బృందంతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణాలకు సంబంధించి రహదారుల విస్తరణలో భాగంగా కొన్ని ప్రదేశాల్లో జాతీయ నాయకుల విగ్రహాలు, ప్రార్థనాలయాలు, గృహాలు, స్ట్రక్చర్లు తదితర నిర్మాణాలకు సంబంధించిన క్లైయిమ్స్ ను కూడా భూమిరాశి పోర్టల్ లో అప్లోడ్ చేశామని వారం రోజుల్లో సంబంధిత నిర్మాణదారులకు నష్టపరిహారం చెల్లించిన వెంటనే సంబంధిత భూములను స్వాధీనం చేసుకొని ఎన్ హెచ్ అధికారులకు అప్పగించి రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేస్తామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి క్లెయిమ్స్ దారులతోపాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.

జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి 2025 అక్టోబర్ మాసం వరకు సమయం ఉందని అయినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు 2025 మార్చి నాటికి పూర్తి చేసి ఇచ్చేందుకు అంగీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాతీయ రహదారి పనులు పూర్తయితే కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాలకు మంచి రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి వెళ్లేందుకు కూడా ఈ రోడ్డు ప్రయాణికులకు సౌకర్యంగా ఉండడంతోపాటు తక్కువ సమయంలో సుదూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూరు మండలాల్లో స్ట్రక్చర్లు కోల్పోయిన వారందరికీ చట్టప్రకారం నష్టపరిహారం ఖచ్చితంగా చెల్లించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని కలెక్టర్ వెల్లడించారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి నాగజ్యోతి, సంబంధిత మండల తాసిల్దార్లు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పెద్దకంబులూరు గ్రామంలో క్షేత్రస్థాయిలో వరి పంట కోత ప్రయోగాల పర్యవేక్షణ.





నంద్యాల జిల్లా:- రుద్రవరం:-నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ బ్యూరో) జే.వేణుగోపాల్ ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) నంద్యాల రుద్రవరం మండలం లో పెద్ద కంబాలూరు గ్రామం మొలక రామ బాలి రెడ్డి పొలం సర్వే నెంబరు 1 నందు పర్యటించి క్షేత్రస్థాయిలో వరి పంటకోత ప్రయోగాలను పర్యవేక్షణ చేశారు. వీరి వెంట మండల సహాయ గణాంకాధికారి, పంటల బీమా ఏజెంట్, వీఆర్ఓ మరియు రైతులు పాల్గొన్నారు. వరిపంట దిగుబడి 5%శ%5 మీటర్ల ప్లాటులో కేజీ 17.760 గ్రాములు వచ్చినట్లు శ్రీ జే.వేణుగోపాల్ ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) నంద్యాల వారు తెలియజేశారు.

## నంద్యాల అయ్యప్ప స్వాములకు స్పెషల్ రైళ్లు

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

నంద్యాల జిల్లా :-నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ బ్యూరో) శబరిమల స్పెషల్ ట్రైన్స్ నంద్యాల మీదుగా జిల్లా అయ్యప్ప దీక్ష స్వాముల కోసం కేంద్ర రైల్వే శాఖ నడుపుతుందని, నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములు ఉపయోగించుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

ట్రైన్ %చీశ%:07147/07148 మచిలీపట్నం - కొల్లం వయా నంద్యాల..23, 30 డిసెంబర్ రోజులలో నంద్యాలలో రాత్రి 8:45 కు చేరుకొని కొల్లం కి మరుసటి రోజు రాత్రి 9:30 కు చేరుకుంటుందని, అలాగే కొల్లం లో 25 డిసెంబర్, 01 జనవరి ఉదయాన్నే 2:30 గంటలకు బయలుదేరి నంద్యాలకు మరుసటి రోజు ఉదయం 2:30 కు చేరుంటుందని ఈ రైలు నంద్యాల అయ్యప్ప స్వామి భక్తులకు చాలా ప్రయోజనం అని ఎంపీ శబరి తెలిపారు. స్వామి మాల ధరించిన వారు ఈ రైలు సదుపాయాన్ని ఉపయోగించాలని ఆమె కోరారు.



## మహిళలు పింక్ టాయిలెట్లు వినియోంచుకోవాలి.

**మరుగుదొడ్ల నిర్వహణ మెరుగ్గా ఉండాలి.**
**కమిషనర్ ఎన్.మౌర్యలి**

తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ మహిళల కోసం ఏర్పాటు చేసిన పింక్ టాయిలెట్లు మహిళలువినియోగించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మహిళలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ (వరల్డ్ టాయిలెట్స్ డే) కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పింక్ టాయ్లెట్, శ్రీనివాసం వద్ద నున్న మరుగుదొడ్లను మంగళవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో మహిళల కోసం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రత్యేకంగా పింక్ టాయిలెట్ ఏర్పాటు చేశామని అన్నారు. అయితే మహిళలు ఈ పింక్ టాయిలెట్ నుసరిగావినియోగించుకోవడం లేదన్నారు. ఇందులో మరుగుదొడ్ల తో పాటు పిల్లలకు పాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా గది ఏర్పాటు చేశామని మహిళలు ఉచితంగావిని యోగించుకోవచ్చని అన్నారు. నగరంలో కూడా పలు చోట్ల నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు ఏర్పాటు




చేశామని, అందులో వినియోగంలో లేని వాటిని తొలగిస్తామని అన్నారు. ప్రజలకు అవసరమైన చోట ఏర్పాటు చేసేలా ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేశామని, ఆయా ప్రాంతాల్లో ప్రజల అవసరాలను బట్టి మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఎక్కడంటే అక్కడ వెళ్ళలేరు వెళ్ళలేరు కాబట్టి వారికోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. గరంలో ఉన్న అన్ని మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రకే వన్నె తెచ్చిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి.

**ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి.నాగరాజు.**

నందికొట్కూరు /ముచ్చుమర్రి నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ 1857 స్వరాజ పోరాటంలో అపర కాలికలాగా శత్రుసంహారం చేసిన వీరవంతా ఝాన్సీ లక్ష్మీబాయి ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అన్నారు. మంగళవారం పగిద్యా ల మండల పరిధిలోని

పాత ముచ్చుమర్రి గ్రామంలో జిల్లా ఉన్నతా పరిషత్ పాఠశాల నందు వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు

**అభినందించిన ఉపాధ్యాయ బృందం**

మంత్రాలయం ,న్యూస్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక అయిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. ఈ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయిలో క్యారమ్స్, బీచ్ వాలీబాల్ పోటీలకు తమ పాఠశాల నుంచి ఎన్నికైనట్లు చెప్పారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి క్యారమ్స్, బీచ్ వాలీబాల్ పోటీలలో 8 మంది జిల్లాస్థాయిలో చక్కటి ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి క్యారమ్స్ బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో కావ్యశ్రీ, బీమేశ్వరి, రాకేష్, వీరేష్, అండర్ 17 విభాగంలో రాధమ్మ, వినయ్, అబ్దుల్లా, కిరణ్ లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో చక్కగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విటోభ రావు, రామన్న, బసవరాజు, శివశంకర్, సుల్తానా, ఉమా మహేశ్వరి, పుష్పలత, హైమావతి, సంధ్యారాణి, ప్రసన్న కుమారి, నాయక్, బృందం పాల్గొన్నారు.



## ఏ.పీ. 38వ తైక్వాండో సబ్ జూనియర్స్ యు-25 కేటగిరీలో బంగారుపతక విజేత బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ పాఠశాల విద్యార్థి కె. జీవన్ కృష్ణ.

నంద్యాల జిల్లా :-నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ బ్యూరో ) బాల అకాడమీ పాఠశాల కరస్పాండెంట్ ఎం జి వి. రవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడమ్ మాట్లడుతూ ఏ.పీ. 38 వ తైక్వాండో సబ్ జూనియర్స్ యు -25 కేటగిరీ లో బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్ లో మూడవ తరగతి చదువుతున్న కె.జీవన్ కృష్ణ నంద్యాల కు చెందిన కె.సూర్యప్రకాష్,%దీ%.




సంధ్యారాణి దంపతుల కుమారుడు బంగారు పతకాన్ని ,మరియు మెరిట్ సర్టిఫికెట్ ను ఎల్.డి.చంద్రమౌళి (జనరల్ సెక్రెటరీ ఏపీ టైక్వాండో అసోసియేషన్), %జ%.హర్షవర్ధన్ ప్రసాద్ ( ఏపీ టఫ్) యునం.వీరస్వామి టి ఏ పి డి ఆర్గనైజింగ్ సెక్రటరీ )%వా.ఖ%.అబ్దుల్ సలాం ఏ పి టి ఏ వైస్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ) చేతుల మీదుగా అందుకున్నాడు. అదేవిధంగా ఈ నెల 29న హర్యానా రాష్ట్రం లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందాడు. ఈ జాతీయ స్థాయి పోటిలో పాల్గొని ఇందులోను విజయమును సాధించి నంద్యాల జిల్లాకి మంచి పేరును తీసుకురావాలని తెలియజేస్తున్నాము. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కుల మతాలకు అతీతంగా నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యతు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నేటి తరానికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని గ్రహించి పాఠశాలలో కొంత సమయం క్రీడలకు కేటాయించడం జరిగినది. విద్యార్థులకు ఏ క్రీడలో ఆసక్తి ఉందో తెలుసుకొని వారు ఆ క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నాము ఇందుకు మాకు అన్ని విధాలుగా సహకరించిన తల్లిదండ్రులకు మా ప్రత్యేక మైన ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

## ఉచ్చ వస్తుందా - తహశీల్దార్ కార్యాలయంలో పోసుకుందాం లే!

ప్రకాశం జిల్లా :-కంభం :-నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ బ్యూరో) ప్రకాశంజిల్లా కంభం పట్టణంలో యూరిన్ వస్తే మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బహిరంగంగా పోసుకునే పరిస్థితి నెలకొంది. ఓ వైపు తహశీల్దార్ కార్యాలయంకు వచ్చే అర్జీదారులు, మరో వైపు సిబ్బంది ఎవరికైనా యూరినల్ వస్తే కార్యాలయం ఎదురుగా లేదా కార్యాలయం వెనుక వైపు పోసుకోవాలి తప్ప వారికి మరో అవకాశం లేదు. రోజూ వచ్చే వారు అక్కడ యూరినల్ పోస్తుండం వింతైతే, ఆ ప్రాంతంలో పారిశుధ్యం లేక దోమలతో బాధితులు, చుట్టు ప్రక్కల గృహాల ప్రజలు అల్లాడిపోతున్నారు. తహశీల్దార్ కార్యాలయం రోడ్డు బయట ఉన్న చెత్త కుండీలో చెత్త అలాగే ఉంటుంది. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకుని ఇక్కడ యూరినల్స్ కోసం టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు..




## చాకలి శ్రీరాములు పై పట్టపగలు తలపై మెడ పై భాగాన వేట కొడవలితో విచక్షణ రహితంగా నరికి పరారైన నిందితుడు.

నంద్యాల జిల్లా :- బనగానపల్లె :-నవంబర్ 19 ((పల్లె వెలుగు న్యూస్ బ్యూరో) బనగానపల్లెలో చాకలి శ్రీరాములు(44) పై పట్టపగలు తలపైన మెడ భాగాన వేట కొడవలితో విచక్షణంగా నరికి పరారైన నిందితుడు. శ్రీరాములు పై వేట కొడవలి తో నరికి దాడి చేసి గోప్యంగా ఎవరికంట పడకుండా మెల్లగా తప్పించుకొని పరారైన నిందితుడు.విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై దుగ్గిరెడ్డి.రక్తపు మడుగులో పడి ఉన్న శ్రీరాములు ను 108 వాహనం లో బనగానపల్లె ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.స్వయాన అన్నకొడుకే శ్రీరాములు ను పట్టపగలు వేట కొడవలితో నరికి హత్య చేసినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు.గతం లో వీరికి ఆస్తివివాదంలో ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది.హత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.



## గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్.

నంద్యాల జిల్లా:- మహానంది:- నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ బ్యూరో) మహానంది. మండలంలోని బొల్లవరం గ్రామ స్. ఏ రోజు పని ఆ రోజు పూర్తిచేయాలని, కార్యాలయానికి వచ్చే వారితో సఖ్యతగా మెలగాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని సిబ్బందికి తాసిల్దార్ సూచించారు. తనిఖీ చేస్తున్న సందర్భంలో కొంతసేపటి తర్వాత ఎంపీడీవో దౌలత్, ఈ ఓ ఆర్ డి నాగేంద్ర పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. పలువురు రైతులు తమ సమస్యలను తాసిల్దార్ రమాదేవికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట వీఆర్వో మాధవ్, పంచాయతీ కార్యదర్శి నాగరత్న, టెక్నికల్ అసిస్టెంట్ హితేంద్ర, నాగరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీశైలంలోవైభవంగా స్వర్ణరథోత్సవం



**శ్రీశైలం నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** రుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.

కాగా ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి

మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని

పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. ఆలయమహాద్వారం ముందుభాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధులగుండా ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.

సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

అదేవిధంగా నాలుగు మాడవీధులలో కూడా భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.

# డా. ఇంతియాజ్ అహ్మద్ కు ప్రతిష్టాత్మక మైన "ఉర్దూ ఐకాన్" అవార్డు ప్రదానం చేసిన ఉర్దూ సాహిత్య కమిటి కార్వాన్-ఎ-ఉర్దూ





**నంద్యాల జిల్లా నవంబర్ 19పల్లె వెలుగు న్యూస్** నంద్యాలను రాష్ట్రంలో ఉర్దూ ఐకాన్ గా నిలిపిన నేషనల్ విద్యా సంస్థలు...డా.నౌమాన్, సమద్

నేషనల్ విద్యా సంస్థల అధినేత డా.ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ ఉర్దూ భాష అభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన "ఉర్దూ ఐకాన్" అవార్డును ఉర్దూ సాహిత్య కమిటి కార్వాన్-ఎ-ఉర్దూ ప్రదానం చేసింది. కమిటి చీఫ్ ప్యాట్రాన్ , ఉభయరాష్ట్రాల ఉర్దూ అకాడమీ మాజి ఛైర్మన్ డా.ఏస్.ఎండి నౌమాన్ , ఉర్దూ కమిటి అధ్యక్షులు ఎస్.అబ్దుల్ సమద్, కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్ చేతులు మీదుగా శాలువా కప్పి, మెమోంటో, పత్రంతో కళాశాలలో నిరాండంబరంగా జరిగిన కార్యక్రమంలో డా.ఇంతియాజ్ అహమ్మద్ ను ఘనంగా సత్కరించారు. ఉర్దూ డే సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అనారోగ్యం రీత్యా ఇంతియాజ్ అహ్మద్ హాజరు కాలేకపోవడంతో అయిన కళాశాలలో అవార్డు ప్రదానం చేసారు. ఈ సంధర్భంగా డా.నౌమన్, అబ్దుల్ సమద్ మాట్లాడుతూ డా.ఇంతియాజ్ కి "ఉర్దూ ఐకాన్" అవార్డుకు ఎన్నిక చేయడంలో కార్వానే ఉర్దూ గర్వపడుతుందని, కళాశాల స్థాపించి , ఉన్నత విద్య అందిస్తూ, ఉర్దూ భాషాభివృద్ధికి డా.ఇంతియాజ్ ఎంతో కృషి చేసి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచారని, ఎందరో విద్యార్థులకు ఉపాధి కల్పించారని డా.ఇంతియాజ్ సేవలను ప్రశంసించారు. సి.అజీస్ ప్రశంసా పత్రం చదివారు. అవార్డు గ్రహిత డా.ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యా సంస్థలు స్థాపించే టైంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న నేడు విద్యార్థులు తమ కాళ్ళపై నిలబడి సమాజం ఉన్నతస్థానాల్లో నిలబడి నందుకు ఎంతో ఆనందం కలుగుతుందని ఆనాడు తాను నాటిన చిన్న మొక్కలు నేడు ఎందరికో నీడనిస్తున్నాయి, తన జీవితం ధన్యమైందన్నారు. తన సేవలకు గుర్తించి గొప్ప బహుమానంగా తనకు "ఉర్దూ ఐకాన్" ప్రదానం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కళాశాల సేవలు తనకు ఎంతో ఇష్టమని, ఆనందాన్ని ఇచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జమీలుద్దీన్ ,అపూట ఉపాధ్యాయులు ముహమ్మద్ ఫరూఖ్,ముహమ్మద్ ఖాసిం, నూరుల్లా ప్రముఖులు రాయలసీమ చాంద్, నవాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఉండి ఆదాయం



**శ్రీశైలం నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** కార్యనిర్వహణాధికారివారి కార్యాలయం శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

( 19.11.2024)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 4,14,15,623/- నగదు రాబడిగా లభించింది.

ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 26 రోజులలో (24.10.2024 నుండి 18.11.2024వరకు) సమర్పించడం జరిగింది.

ఈ నగదుతో పాటు 322 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారు, 8 కేజీల 520 గ్రాముల వెండి లభించాయి.

అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 739, యూఏఈ దిర్హమ్స్ 50, ఈరోస్ 20, ఆస్ట్రేలియా డాలర్లు 135, కెనడా డాలర్లు 100, సింగపూర్ డాలర్లు 205, కత్తారు రియాల్స్ ఓమన్ రియాల్స్ 2. ఓమన్ బైసా 600, మలేషియారింగిట్స్ 2. బహ్రైన్ దినార్ 61, 1. ఘనా సీడీస్ - 200, ఉగాండ షిల్లింగ్స్- 1000, జపాన్ యన్స్- 116, మెక్సికో పిసో - 1020 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమములో యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో విజ్ఞానంతోకూడిన అవగాహనాత్మక చర్చ కార్యక్రమం నిర్వహణ

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.



**నంద్యాల జిల్లా :-నవంబర్ 19పల్లె వెలుగు న్యూస్ బ్యూరో)** రాజీవ్ గాంధీ మేమోరియల్ ఇంటర్ నేషనల్ స్కూల్ (ఆర్ జి ఎం ఐ ఎస్) విద్యార్థులతో విజ్ఞానంతోకూడిన అవగాహనాత్మక చర్చ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ నిర్వహించారు.

ఈ అవగాహనాత్మక చర్చ కార్యక్రమంలో ఎస్పీ గారు విద్యార్థినీ విద్యార్థులతో విజ్ఞానంతో కూడిన ఆసక్తికర విషయాలు అనగా సైబర్ నేరాలు, శిశు కార్మిక వ్యతిరేకం, సాంకేతికత వినియోగం, అవినీతి నిర్మూలన, పోలీసుల పాత్ర, తప్పుడు వార్తల నివారణ, అజాగ్రత్తగా డ్రైవింగ్, మహిళల వేధింపులు వంటి అంశాలపై చర్చ జరిగింది.

ఈ సమావేశం ప్రారంభంలో పోలీస్ అధికారి సైబర్ నేరాలు గురించి, సైబర్ నేరస్తుల చేతిలో మోసపోతే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటర్నెట్లో భద్రతా చర్యలు మరియు సైబర్ మోసాలపై ప్రశ్నలు అడిగారు. అధికారి ప్రాక్టికల్ సలహాలు ఇచ్చి, ఇటీవలి సైబర్ మోసాల ఉదాహరణలను పంచుకుని ఆన్లైన్లో అప్రమత్తత అవసరాన్ని వివరించారు.

సాంకేతికత వినియోగం దాని లాభాల గురించి మాట్లాడుతూ అదే సమయంలో దుర్వినియోగం ప్రమాదాల గురించి హెచ్చరించారు.పోలీసులు నేరాలను చేదించడానికి సాంకేతికతను ఎలా ఉపయోగిస్తారో ఉదాహరణలతో వివరించారు.సమాజం మరియు పోలీసుల మధ్య మంచి సంబంధాలు ఎలా అవసరమో విద్యార్థులకు తెలియజేస్తూ శాంతి భద్రతలో పోలీసుల పాత్ర గురించి వివరించారు.

సమాజంలో సోషల్ మీడియా వేదికగా మరియు ఇతర ప్రసారమాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు వార్తల గురించిన ప్రమాదాలను వివరించి,ఏదైనా సమాచారాన్ని పంచేముందు సరిచూసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలపట్ల జాగ్రతగా ఉండాలని సురక్షిత ప్రయాణం పట్ల అవగాహన కల్పించారు.మహిళల వేధింపులకు గురైతే హెల్ప్ నంబర్లు 100,112 కు కాల్ చేసి పోలీసు వారిని ఆశ్రయించాలని వివరించారు.

పోలీస్ అధికారి సమాజంలో జవాబుదారీతనాన్ని పెంచడానికి విద్యార్థులను ప్రోత్సహించి, సమస్యల పరిష్కారంలో పోలీసుల మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు."అవగాహన అనేది భద్రతకు మొదటి మెట్టు. మన యువత సమాజాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాలి," అని జిల్లా ఎస్పీ అన్నారు.

"ఈ రోజు సమావేశం వల్ల పోలీసుల పనితీరుపై మాకు అవగాహన పెరిగింది," అని ఆర్ జి ఎం ఐ ఎస్ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.ఇలాంటి సమావేశాలు పోలీసులు మరియు యువత తరగతుల మధ్య నమ్మకాన్ని, పరస్పర గౌరవాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆర్ జి ఎం ఐ ఎస్ ప్రిన్సిపల్ గాయత్రి ,ఉపాద్యాయులు సర్ఫరాజ్,అనిత,మరియు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల జిల్లా :-నవంబర్ 19 (పల్లె వెలుగు న్యూస్ బ్యూరో)** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 2 లక్షల 48 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 3 గురు బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 2 లక్షల 48 వేల రూపాయలను చెక్కుల రూపంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు

**చేనేతకు చంద్రబాబు పాలన ఎప్పుడూ స్వర్ణయుగమే**
**50 ఏళ్లకు చేనేత కార్మికులకు రూ.4 వేల పెన్షన్లు .**
**6 నెలల్లో 3 ఆప్కో షోరూమ్ ల ఏర్పాటు**
**త్వరలో 2 వీవర్ శాలల ఏర్పాటు**
**10 క్లస్టర్లు కూడా ఏర్పాటు చేయబోతున్నాం ..**
**ఆదిత్య బిర్లా గ్రూప్ సహకారంలో క్లస్టర్ల ఏర్పాటు**
**త్వరలో 5 శాతం జీఎస్టీ రియింబర్స్ మెంట్ కు చర్యలు**
**మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్**
**నూలు కొనుగోలుకు సబ్సిడీ**
**చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా పథకం 2014-19 నాటి పథకాలన్నీ అమలు చేస్తాం**
**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**



**అమరావతి చీఫ్ బ్యూరో నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏడో రోజు (19.11.2024) పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలు ఇచ్చారు

గత 5 ఏళ్లగా చేనేత రంగంలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి.ఈ బాధలు తాళలేక నేతన్నలు కొన్ని చోట్ల ఆత్మహత్యలు చేసుకున్నారు

2014లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యమిచ్చారుఅందుకు నాటి చంద్రబాబు పాలన నేతన్నలకు స్వర్ణయుగం గడిచింది.చేనేత రంగ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారుపావలా వడ్డీ రాయితీ, వడ్డీ రాయితీ ఇచ్చాం చేనేత సహకార రంగాలకు, ఆప్కో ల కోసం 20 నుంచి 30 శాతం ప్రత్యేక రిబేట్ పథకంతో పాటు థ్రిఫ్ట్ పథకం అమలు చేశాం. నూలు, రంగుల, రసాయినా కొనుగోలుపై 40 శాతం అందజేశాం. చేనేత సహకార రంగాలకు మార్కెటింగ్ ప్రోత్సాహం కూడా అందించాం.పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం టారిఫ్ రాయితీ అందించాం వీవర్ ముద్ర పథకం కింద రుణాలు అందజేశాం తరవాత వచ్చిన జగన్...నేతన్నలకు తీవ్ర మోసం చేశాడు

నా నేతన్నలు,నా బడుగు బలహీన వర్గాలు అని చెప్పి వారిచేత ఓట్లేసుకుని... నేతన్నలను జగన్ మోసం చేశారు...ప్యాలెస్ లు, బంగ్లాలుకట్టుకున్నారు.2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ జగన్ నిలిపేశాడు...

నేతన్న నేస్తం పథకం మాత్రమే అమలు చేశాడు.

అదీ కేవలం వైసీపీ కార్యకర్తలకు మాత్రమే బటన్ నొక్కి సాయం చేశాడని

పోగును వస్త్రంగా మార్చి మనందరి మానాన్ని కాపాడుతున్న అర్హులైన నేతన్నలకు మాత్రం తీవ్ర అన్యాయం చేశాడు..

యువగళం పాదయాత్రలో యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ స్వయంగా నేతన్న కష్టాలు చూసి చలించిపోయారని

తీవ్ర కష్టాల్లో ఉన్న నేతన్నలకు ఆదుకోవాలన్న సదుద్దేశంతో మంగళగిరిలో వీవర్ శాల ను ఏర్పాటు చేశారు...

ఆ వీవర్ శాల ద్వారా నేతన్నలకు 365 రోజులూ పని కల్పిస్తున్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాటి నుంచి నేతన్నలకు ఆదుకునేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది..

ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను నెరవేర్చుతూ పథకాలు అమలు చేస్తున్నాం...

చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వృద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నాం

నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(ఎన్ఐఎఫ్టీ) ఏర్పాటు చేస్తున్నాం

థ్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నాం.పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం రాయితీ అందిస్తున్నాం

నేతన్నల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయబోతున్నాం

నేతన్నలకు ఆరోగ్య బీమా పథకం అమలు చేస్తున్నాం చేనేత వస్త్రాలపై 5 శాతం మేర జీఎస్టీ రియింబర్స్ మెంట్ ఇవ్వబోతున్నాం

చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని

అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నాం విజయవాడలోని చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా వచ్చి ప్రారంభించారు.

చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మికుల్లో ఏర్పడింది.

తమ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో అయిదు నెలల్లో ఆప్కో ద్వారా అమ్మకాలు 9.8 శాతం పెరిగాయి.రెడీ మేడ్ వస్త్రాల అమ్మకాలు(లివరీ సేల్స్) 70 శాతం పెరిగాయి.

ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా చేనేతలకు నూతన డిజైన్లపై శిక్షణ ఇస్తున్నామని ఆప్కోలో కష్టమర్లనుహ్యాండిచేయడంతో పాటు మార్కెటింగ్ స్కిల్స్ పెరిగడానికి షోరూమ్ మేనేజర్లకు శిక్షణమిచ్చామన్నారు.

త్వరలో సెల్లర్స్ అండ్ బయర్స్ సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని

ఈ సమావేశం ద్వారా చేనేత వస్త్రాల స్టాకును విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల విక్రయాలు చేపట్టామన్నారు గడిచిన 6 నెలల్లో రూ.32.50 లక్షల అమ్మకాలు చేశామన్నారు 6 నెలల కాలంలో 3 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేశాంకొత్తగా 10 క్లస్టర్లు ఏర్పాటుచేయనున్నాం...ధర్మవరంలోరూ.10కోట్లతోక్లస్టర్ఏర్పాటుచేయబోతున్నాం ఆదిత్య బిర్లా గ్రూప్ సహకారంతో 4,5 జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయబోతున్నాం..మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన వీవర్ శాల మాదిరిగా...రెండు వీవర్ శాలలు ఏర్పాటు చేయడానికి విజయనగరం, కర్నూలు ఎంపీలు ముందుకొచ్చారు.. ఇందుకో వారు చేరో కోటి రూపాయల నిధులు కేటాయించారు.

చేనేతలకు చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువైంది...చేనేత వస్త్రాలు ధరించాలని, మన సంప్రదాయాలను కాపాడుకుందామని, నేతన్నలకు అండగా ఉందామని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలు చేపట్టింది.చేనేత వస్త్రాల అమ్మకాలతో పాటు వినియోగం పెరిగేలా ఎయిర్ పోర్టుల్లోనూ ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేశాం

విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించబోతున్నాం...

ప్రతి ఒక్కరూ వారాని ఒకసారయినా చేనేత వస్త్రాలు ధరించాలి


# మహిళలపై దాడులు జరగకుండా చైతన్య పరచాలి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీలో మాట్లాడుతూనానియోజకవర్గానికి మాత్రమే కాదు రాష్ట్రంలో ఉన్న మిగతా వారందరికీ కూడా ఉపయోగపడుతుందని అన్నారుహెూం శాఖకు 8495 కోట్లుఇవ్వడంజరిగిందన్నారునా ఆలోచన దేశంలో డిఫెన్స్ కి,రాష్ట్రంలో పోలీసులకు సరిపోయేంత బడ్జెట్ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.చాలా నియోజకవర్గాల్లో నాతో పాటు ఎమ్మెల్యే లందరూ అగ్రి అవుతారని పోలీస్ శాఖలో వాహనాలు లేవని, వాహనాలకు మరమ్మతులు రావడం, వాటి మరమ్మతులకు కూడా వేరే వారిని అడిగే పరిస్థితి రాకూడదని అడుగుతున్నానన్నారు. గతంలో బ్రిటిష్ వారు కట్టిన పోలీస్ స్టేషన్లలో ఇంకా కొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.తమ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని చాగలమర్రి మండలంలోని పోలీస్ స్టేషన్ లో కూర్చొని ఉద్యోగం చేయాలంటే ఎక్కడ పైనుంచి పెచ్చులు ఊడి పడుతుందో అన్నట్లుగా స్టేషన్లు ఉన్నాయనిఅందుకోసమని ఇంకా కూడా బడ్జెట్ పెంచాలని కోరుకుంటున్నాను అన్నారు గత ఐదు సంవత్సరాల్లో జరిగిన దాడులు మహిళలపై జరిగిన అత్యాచారాలు, హత్యలుచూస్తున్నామనివాటికీ న్యాయం జరగాలంటే మన రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మన రాష్ట్రంలో సరైనటువంటి ఫారెన్సిక్ ల్యాబ్లు లేవనిఏదైనా ఇంపార్టెంట్ కేసులు ఉన్నాయి అంటే అవి హైదరాబాదు పంపించాలన్నారు హైదరాబాద్ కు పంపించిన వాటి రిపోర్టు రావాలంటే కొన్ని నెలలుటైంతీసుకుంటున్నారనిడి.ఎన్.ఏ. టెస్టులకు, ఇంపార్టెంట్ క్రైమ్ లలో మొబైల్ ఎగ్జామినేషన్ చేయటానికి మన రాష్ట్రంలో ప్రత్యేక ల్యాబ్ లు ఏర్పాటు చేయాలనిఅన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులపై హెూంశాఖ వారు ఒక యాడ్



రూపంలోచూపించాలనిచాలామంది చిన్న పిల్లలు, మహిళలపై జరుగుతున్న దాడులు బయటకు పెట్టలేకపోతున్నారన్నారుషార్ట్ ఫిలిమ్స్ లేదా డాక్యుమెంటరీ రూపంలో యాడ్ రూపంలో హెూంశాఖవారుతీసుకురావాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి



## ఆకాంక్ష జిల్లాల ఆశయసాధన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప చీఫ్ బ్యూరో నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** ఆకాంక్ష జిల్లాల (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్) ఆశయాలకు అనుగుణంగా... అధికారులు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్ బోర్డు రూమ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన "ఆకాంక్ష జిల్లాల ఆశయసాధనలో భాగంగా జిల్లాలో కార్యాచరణ, ప్రగతి"పై సంబందిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్బంగా.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజికస్థాయిని(అభివృద్ధి).ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి.. 6 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులోముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ – నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు ...మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం.. సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.


అన్ని శాఖల పరిధిలో కొరత ఉన్న సౌకర్యాలు,



సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటీవ్ గా ఆలోచించాలన్నారు. అందుకు సంబందించి రోజువారీ డేటా ఎంట్రీలో ఎక్కడా గ్యాప్ లేకుండా.. ఎప్పటికప్పుడు డేటాను ఫుల్ ఫిల్ చేయాలన్నారు. వినూత్నమైన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చేందుకు ప్రతి శాఖ సంసిద్ధం అవ్వాలని.. జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నాగరాజు, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్,ఐసిడిఎస్ అధికారిని శ్రీలక్ష్మి, సీపీఓ వెంకటరావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు జనార్ధన్, ఏపీఎంఐపి పీడీ వెంకటేశ్వర రెడ్డి,తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# వివాహ వేడుకకు హాజరైన టిడిపి నాయకులు



**జూపాడుబంగ్లా నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** కర్నూలు లోని శ్రీ వాసవి కళ్యాణ్ సదన్ లో మంగళవారం జూపాడుబంగ్లా ఎంపీడీవో డి .గోపికృష్ణ కుమార్తె రిసెప్షన్ కు ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు సి. గిరీశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్, రెడ్డి, పి. శ్రీనివాసులు, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, జంగాల పెద్దన్న హాజరై నూతన వధూవరులకు వివాహ జీవితంలో ఆనందంగా జీవించి సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆశీర్వదించి అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవును కలిసిన భాస్కర్ యాదవ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ని కలిసిన ఆళ్లగడ్డ పట్టణ టిడిపి నాయకుడు బీవీ భాస్కర్ యాదవ్ మంగళవారం తిరుపతిలో చైర్మన్ ను ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. తనను కలిసిన భాస్కర్ భాస్కర్ యాదవ్ కు చైర్మన్ నరసింహ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని యాదవ్ కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు. అలాగే ప్రతి యాదవ కుటుంబాన్ని యాదవ కార్పొరేషన్ ద్వారా వారి అభ్యున్నతికి పాటుపడాలని భాస్కర్ యాదవ్ తెలిపారు అలాగే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవాలని కోరారు. యాదవ కుటుంబాల అందరికీ న్యాయం చేసే విధంగా కార్పొరేషన్ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చైర్మన్ నరసింహ యాదవ్ తెలిపారు.

# ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు వినతి

## -మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను కోరిన ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర్ రెడ్డి

**అమరావతి . నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** :కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి కోరారు. వెలగపూడి సచివాలయం లోని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ పేషీ కార్యాలయంలో ఎమ్మిగనూరు న్యాయవాదుల సంఘం ప్రతినిధులతో కలిసి మంత్రి ఫరూక్ ను ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కలిశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అవసరం, ఆవశ్యకతలపై న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఎమ్మిగనూరు దివంగత టిడిపి నేత బివి మోహన్ రెడ్డి తో తనకు ఉన్న వ్యక్తిగత అనుబంధం ను మంత్రి ఫరూక్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి తో పంచుకున్నారు. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం



ప్రభుత్వంలో బివి మోహన్ రెడ్డి తో కలిసి కీలకమైన మంత్రిత్వ శాఖలకు ప్రాతినిధ్యం వహించడం, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులకు సంక్షేమ కార్యక్రమాలకు తామిద్దరం చేసిన కృషిని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుపై వీలైనంత త్వరగా కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి , న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు.

## ఝాన్సీ లక్ష్మి భాయిని ఆదర్శంగా తీసుకోవాలి ఎస్సై నగీన

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** ఝాన్సీ లక్ష్మి జయంతి వేడుకలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ శారా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై నగీన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నగీనా మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి బ్రిటిష్ వారిపై విరోచితంగా పోరాడి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరనారి మహిళా సాధికారతకు నేటి



మహిళలకు ఆదర్శమని ఆమె కొనియాడారు. ఝాన్సీ లక్ష్మీ భాయ్ అడుగుజాడల్లో నేటి బాలికలు అందరూ నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి అమీర్ భాష వైస్ ప్రిన్సిపాల్ శారా విజయ్ కుమారి ఝాన్సీ లక్ష్మి భాయ్ గురించి ప్రసంగించారు.

# బెల్టుషాపులతో క్షేత్ర పవిత్రతకు భంగం

**మంత్రాలయం, న్యూస్**

: ప్రముఖ ఆధ్యాత్మిక పవిత్ర పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో బెల్టు షాపుల నిర్వహణ ద్వారా క్షేత్ర పవిత్రతకు భంగం కలుగుతుందని భక్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెల్టు షాపులను నడుపుతున్న వారిని బెల్టు తీయాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసినా ఆయన ఆదేశాలు బేఖాతరు చేసి బెల్టు షాపులను ఇష్టారాజ్యంగా ఆంధ్ర, కర్ణాటక మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ళు బెల్టు షాపులు వద్దు క్షేత్ర పవిత్రత ముద్దు అని టిడిపి కార్యాలయం వద్ద నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా శ్రీ రామ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనతో స్పందించిన పోలీసులు తూతూ మంత్రంగా రెండు రోజుల పాటు బెల్టు షాపుల నిర్వహణ లేకుండా చేశారని తర్వాత మళ్లీ యథావిధిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం మత్తులో తూగుతున్న మంత్రాలయం క్షేత్రాన్ని శ్రీ మఠం యాజమాన్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని లేని పక్షంలో శ్రీ మఠం యాజమాన్యం పై భక్తులకు మరోరకంగా అనుమానాలు తలెత్తే అవకాశం ఉందంటున్నారు.

. బెల్టు షాపుల నిర్వాహణ వెనుక ఉన్న అసలు సూత్రధారుల పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మంత్రాలయం క్షేత్ర పవిత్రతను కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

# రైతులు వేసిన పంటలను కాపాడండి

## ఎమ్మార్పీఎస్



**పాములపాడు నవంబర్ 19పల్లె వెలుగు న్యూస్** పాములపాడు మండలం రుద్రవరం మరియు తదితర గ్రామాలలో పంట కాలువను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని రైతులు వేసిన పంటలను కాపాడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ లింగాల స్వాములు మాదిగ ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకుడు పెద్దన్న జిల్లా కలెక్టర్ గారికి రైతులతో కలిసి వినతిపత్రం సమర్పిస్తూ

ఈ సందర్భంగా స్వాములు పెద్దన్నలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో ఊరికి ఆనుకొని ఉన్న గుడిపాల్ల పంట కాలువను ఒక వ్యక్తి ఆక్రమించుకొని కళ్ళం దొడ్డికి కలుపుకున్నందుకు సర్వేనెంబర్ 521. 554. 518. 517 /%ూ%. 517 బి లలో పెద్ద శివుడు తమ రాజు శ్రీనివాసులు పి శివ శివుడు ఎస్ వెంకటేశ్వర్లు అనే రైతులకు సంబంధించిన పది ఎకరాల భూమికి సాగునీరు లేక మూడు సంవత్సరాల నుండి పంటలు ఎండిపోయి రైతుల నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఇంకొక రైతు పైన కాలును పూడ్చినందుకు నా పొలం దగ్గర నీరు ఎక్కువై నా పొలం నాశనం అవుతుందని అతని పొలం దగ్గర ఎత్తుగా కట్ట వేయడం వలన పైన ఉన్న 540. 541. 521 %ూ% .539 .538 .519. 568 .569. సర్వే నంబర్లలో గల కురు సాహెబ్ హుస్సేన్ సాహెబ్ వీరస్వామి హిమాన్సా రామకృష్ణుడు రాముడు నాగేశ్వరరావు ఇస్మాయిల్ శ్రీనివాసులు శివ దస్తగిరి అనే రైతులకు సంబంధించి 15 ఎకరాల భూమి మునుకకు గురై వేసిన పంటలు మునిగిపోయి నష్టపోతున్నారని ఆయన అన్నారు. వెంటనే మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వ పంట కాలువలను చూపించి రైతులకు న్యాయం చేసి వేసిన పంటలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం రైతులు పాల్గొన్నారు

# మేలైన వ్యవసాయ పద్ధతులు మరియు గ్యాప్ సర్టిఫికేషన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం....

## రసాయనక రహిత ఆహార ఉత్పత్తులు..

## ఏడి ఆంజనేయ.. ఏవో పవన్ కుమార్..



**వెలుగోడు నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్.** వెలుగోడు మండలంలోని గుంతకండాల గ్రామంలో ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమానికి ఏడి ఆంజనేయ పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు 40 మంది రైతులను మన ఊరి నేస్తాలు అనే రైతు ఉత్పత్తిదారుల సంఘం (%ఫీూ%)తో అనుసంధానం చేసి 20 హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఏడి ఆంజనేయ తెలిపారు.

ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ తక్కువ సాగు ఖర్చుతో అధిక దిగుబడులు అధిక ఆదాయం పొందడం, రైతును తన పొలంలో స్వయం నిర్ణయాధికారిగా చేయడం లక్ష్యంగా, మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ, రసాయనిక పురుగు మందులు, ఎరువులను తగ్గించి, సేంద్రియ పదార్థాల వాడకంతో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి పొలంబడి ఉపయోగపడుతుంది, అలాగే నాణ్యమైన ఉత్పత్తులను సాధిస్తూ ఇండ్ గ్యాప్ సర్టిఫికెట్ పొందడం వల్ల రైతులు ఎగుమతి ప్రణాళిక అనుగుణంగా పంట నికర ఆదాయం పెంచుకోవచ్చని ఏఓ పవన్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ ఏఈఓ అజిత్ కుమార్ రెడ్డి, విస్తరణ సిబ్బంది అప్సర అలీ, రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ హరీష్ పొలంబడి రైతులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

**కొత్తపల్లి: నవంబర్ 19పల్లె వెలుగు న్యూస్** గ్రామాల్లో ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని ఎంపీడీవో దాసరి మేరి సూచించారు మంగళవారం మండల పరిధి లోని గోకవరంలో గ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించి అవగాహన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో మేరీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుందని అనేక రకాల రోగాలు , జబ్బుల వస్తాయని, చెప్పడం జరిగింది ప్రతి కుటుంబ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తద్వారా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తారని సూచించారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది ప్రజలు సద్వినియోగం చేసుకోని గ్రామాభివృద్ధికి తోల్పడాలని బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయేంద్ర , గ్రామ సర్పంచు, స్కూల్ హెడ్మాస్టర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ సచివాల సిబ్బంది పాల్గొనడం జరిగింది



## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో -ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



**కొత్తపల్లి: నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని గోకవరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో మేరీ తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, చిన్నపిల్లలకు, అందివాలన్నారు మెనూ ప్రకారంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని గర్భిణీ స్త్రీలను బాలింతలను ఆరా తీశారు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ఆకుకూరలను పండ్లను తీసుకోవాలని సూచించారు అంగన్వాడి కేంద్రాలలో మెను ప్రకారంగా ఆహారాన్ని అందించని ఎడల వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న ఆధార్ క్యాంపులను ఎంపీడీవో మేరీ పరిశీలించి ప్రజలు ,విద్యార్థులు ,ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవలని ఆధార్ కార్డులో తప్పులు ఉంటే సరిచేసుకోవాలనికి మంచి అవకాశం అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, గర్భిణీ స్త్రీలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**మహానంది నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని తిమ్మాపురం సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మీ పేర్కొన్నారు.57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తిమ్మాపురం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.పాఠశాలలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు.దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.అనంతరం మాజీ సర్పంచ్ గంగమ్మను సన్మానించారు.స్కిప్పింగ్ మ్యూజికల్ చైర్స్,రంగవల్లికలు పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.రవిరాజు,కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత,ఉపాధ్యాయిని బృందం,తిమ్మాపురం యూపీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అనురాధ,దూదేకుల చంద్రమౌళి పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ.

**నందికొట్కూరు నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని మంగళవారం మల్యాల,బిజినవేముల తదితర గ్రామాలలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మస్టర్స్ పరిశీలించి సూచించిన కొలతల మేరకు పనులు చేయాలని, ఉపాధి కూలీలు పని చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అలివేలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో ఆరుద్రోత్సవం పూజలు

## మహానందీశ్వర స్వామివారికి వైభవంగా అన్నాభిషేకం



**మహానంది నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం శివుని జన్మనక్షత్రం ఆరుద్ర సందర్భంగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి ఆరుద్రోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు వేదమంత్రాలతో మహానందీశ్వర స్వామివారికి విశేష ద్రవ్యాలు,పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం వేదమంత్రోచ్చరణలతో అన్నాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డోన్ లో ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి




**నంది పత్రిక, నవంబర్ :19 పల్లె వెలుగు న్యూస్** డోన్ పట్టణములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో స్థానిక కార్యాలయములో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీగారి జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు యు.జనార్దన్, మాట్లాడుతూ. భారతదేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరగాంధీ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని,ఇందిరమ్మ రాజ్యం లో భారత దేశంలో ప్రతి ఇల్లు సుఖ సంతోషాలతో ఉండాలని, ఇందిరాగాంధీ లేకుంటే బంగ్లాదేశ్ అనే దేశమే ఉండేది కాదు అని,ఈ రోజు బంగ్లాదేశ్ ప్రజల కోసం, బంగ్లా దేశం విముక్తి కోసం ఇందిరమ్మ చేసిన ధైర్యసాహసాలు ఇక మరెవరూ చేయలేదని ఈ భూప్రపంచం మీద బంగ్లాదేశ్ అనే దేశం ఉన్నంతకాలం ఇందిరమ్మ వాళ్ళ గుండెల్లో బతికే ఉంటారు.అని వారు కొనియాడారు, అంతే కాకుండా భారత రాజకీయాల్లో ఇందిరాగాంధీ ఒక శకానికి సంకేతం. దేశ ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాలపై ఆమె ప్రభావం తీవ్రమైనవి మరియు మరువలేనివి,బ్యాంకులు జాతీయకరణ, 20 సూత్రాలుపథకం,బంగ్లాదేశ్ విముక్తి, భారీ పరిశ్రమలు ఆమె కీర్తిని ఇనుమడింప జేశాయి.బలహీనవర్గాల బాంధవిగా, తెగింపు చొరవ సాహసం కలబోసుకున్న నేతగా,ఉక్కుమహిళగా ఇందిరాగాంధీ భారత రాజకీయాల్లో సుస్థిరస్తానం సంపాదించుకున్న రని ఆమెను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు యు.జనార్దన్,లీగల్ సెల్ న్యాయవాది పి. జీవన్ బాబు,

డోన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే రాజశేఖర్, డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.శేఖర్ యాదవ్,పి హనుమాన్ ,తదితరులు పాల్గొన్నారు.

# పెసరవాయి ఫ్యాక్షన్ పికెట్ ను ఆకస్మిక తనిఖీ...



నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూూ% ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెసరవాయి పోలీసు ఫ్యాక్షన్ పికెట్ ను గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ %జ.జ% నాగార్జున రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పెసరవాయి గ్రామంలోని పరిస్థితులపై సిబ్బంది అడిగి తెలుసుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో %జజ% కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన వారిపై నిఘా ఉంచాలని ,గ్రామంలో అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు తనకు సమాచారం అందించాలని, గ్రామంలో ఫుడ్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామ పరిస్థితులను అంచనా వేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అనంతరం గ్రామంలోని ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలో ఎలాంటి అల్లర్లుకు, గొడవలకు వెళ్ళకుండా ఐకమత్యంతో ప్రశాంతంగా జీవించాలని తెలియజేశారు. అనంతరం బాల్యవివాహాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు ,రోడ్డు ప్రమాదాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించారు.

## బహిరంగ మలవిసర్జన నిర్మూలన మన అందరి బాధ్యత.



**నందికొట్కూరు నవంబర్ 19( పల్లె వెలుగు న్యూస్** మున్సిపాలిటీ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాల నందు మంగళవారం డేటాల్ బనేగా స్వస్థ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ సొడ్స్ సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పిడతల పుల్లన్న ఆధ్వర్యంలో ప్రపంచం మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, మండల విద్యాధికారి సుభాన్ హాజరయ్యారు. అనంతరం వారు వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రాధాన్యత పై , పరిసరాల శుభ్రత పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడతారని, బహిరంగ మలవిసర్జన నిర్మూలన మన అందరి బాధ్యత వారు విద్యార్థులకు సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల నందు పరిసరాలు మరియు వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్ర పరిచే ఆయా మద్దమ్మను కమిషనర్ మరియు విద్యాధికారి సంయుక్తంగా శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 167కె భూముల పరిశీలించిన తాహసిల్దార్



**కొత్తపల్లి: నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్**

మండలంలోని శివపురం గ్రామంలో ఎన్ హెచ్ 167 కె భూములను మంగళవారం తహసిల్దార్ ఉమారాణి పరిశీలించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ శివాపురం గ్రామంలో ఎన్ హెచ్ 167కె రహదారి నిర్మాణానికి 7 ఎకరాలు భూమిని రైతులు కోల్పోతున్నారు

ఎన్ హెచ్ 167 కె రహదారి నిర్మాణకి భూములు కోల్పోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు పరిహారం అందిన వెంటనే పనులు ప్రారంభమవుతాయ

## మినుము పంట నశించే తెగుళ్లపై రైతులకు అవగాహన

**ఆత్మకూరు నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్**

మినుము పంటను ఆశించే తెగుళ్లపై రైతులు అవగాహన కలిగి వాటి నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని డి ఆర్ సి ఏ ఓ హేమలత,ఉద్యానవన శాఖ అధికారి చందన, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డిలు అన్నారు, మంగళవారం మండలంలోని శ్రీపతిరావుపేట పిన్నాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా డిఆర్సిమలత ఉద్యానవన శాఖ అధికారి చందన ఏవో విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ మినుము పంటను ఎక్కువగా లద్దె పురుగు, పల్లాకు, తెల్ల దోమ తెగుళ్లు ఆశిస్తాయని అన్నారు, లద్దె పురుగు నివారణకు ఇమామే క్లీవ్ బెంజో ఎయిట్ లీటర్ల నీటికి 0,5 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని విషపు ఎర తయారీకి,10, కేజీల తవుడు,కేజీ బెల్లం,క్లోరో పైరిపాస్ లేదా క్వి నాల్ పాస్500, ఎమ్మెల్ కలుపుకొని విషపు ఎర తయారుచేసి సాయంత్రం వేళలో మినుము పంటల్లో చల్లుకోవాలి అన్నారు, పల్లాకు తెగులు నివారణకు పసుపుపచ్చ జిగురు అట్టలు 6 కన్నుంచిత 10. చొప్పున ఎక్కడ పొలంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు,దీనివల్ల తెల్ల దోమలు నివారించుకోవచ్చు అన్నారు, తెగులు ఉధృత అధికంగా ఉన్నప్పుడు లీటర్ నీటికి ఐదు గ్రాముల వేప నూనె లేదా

డయోమితాజ్ఞ మ్ త 0,2 గ్రాముల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు,మినుము పంట సాగులో వ్యవసాయ అధికారులు సూచనలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడును సాధించవచ్చు అని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సేవ కేంద్రం సిబ్బంది ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు,



## కాశీ విశ్వేశ్వర స్వామి కి అన్నాభిషేకం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ప్రాంగణంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి కార్తీకమాసం సందర్భంగా స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయ శర్మ అర్చకత్వంలో మంగళవారం అశేష భక్తజన సమూహంలో భక్తి శ్రద్ధలతో లోకకల్యాణం కోసం "అన్నాభిషేకం" కార్యక్రమం కనుల పండువుగా జరిగింది.

అనంతరం విశేష అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శానుగ్రహం గావించారు.భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూర్యయ్య, కార్యదర్శి శ్రీనివాస్ పాలకవర్గం వారు అందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు..

## మంత్రాలయం నియోజకవర్గంలో షాదిఖానాలను ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర న్యాయ శాఖ మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఎండి ఫరూక్ కలిసిన. టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం,న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో షాదిఖానాలు ఏర్పాటు చేయాలని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎండి ఫరూక్ ను మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కోరారు. మంగళవారం మంగళగిరి మినిస్టర్ ఛాంబర్ లో న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎండి ఫరూక్ ను మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కబ్జాకు గురైన వక్ఫ్ బోర్డుకు భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని లెటర్ ప్యాడ్ ద్వారా తెలియజేయ జేశారు.ఈ కార్యక్రమంలో యువనాయకులు ఎన్. రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ డీజీపీని కలిసిన టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి



**మంత్రాలయం ,న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావును కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి , పత్తికొండ ఎమ్మెల్యే కే.ఇ శ్యాం బాబు మర్యాదపూర్వకంగా మంగళవారం మంగళగిరి డీజీపీ కార్యాలయం కలిశారు.జిల్లా లోని వివిధ సమస్యలపై ఆయన చర్చించారు.

## శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**వెలుగోడు నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు 19/11/2024వ వ తేదీన ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడది మరియు మహిళలకు మ్యూజికల్ చైర్స్ గేమ్స్ నిర్వహించడమైనది, గెలుపొందిన వారికి ముగింపు వారోత్సవాల్లో బహుమతులు ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమం నందు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నలిని మేడం, డాక్టర్ పద్మావతమ్మ గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు

## ఘనంగా కాలికమ్మ అమ్మవారికి పుజలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల కాలికమ్మ చంద్రశేఖర స్వామి.వారి ఆలయంలో మంగళవారం చంద్రసేకర స్వామి వారికి గుడికివచ్చిన ప్రతి భక్తుడు ఓం నమో శివాయ అను నామతో సుగంధ పంచామృత అభిషేకం ఓం శ్రీ కాలిమాత సేవ సమాజం వారిచే నిర్వహించబడినది.

కార్తీక మాసంలో అమ్మవారికి విశేషముగా పుజలు నిర్వహించిన తదనంతరం మంగళవారము శుభ సందర్భంగా అమ్మవారికి అష్టాదళపాదపద్మసేవ అంగరంగ వైభవంగా నిర్వహించి,భక్తులకి ప్రసాద వితరణ నిర్వహించాడు జరిగింది.

## బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారం

**మహానంది నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని మహానంది ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత చర్యలు పాటించాలన్నారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్,ఎంఈఓ 2 నారాయణ,ఇన్చార్జి హెచ్ ఎం.శ్రీకాంత్ శర్మ,స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సురేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారం

**మహానంది నవంబర్ 19 పల్లె వెలుగు న్యూస్** బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని మహానంది ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత చర్యలు పాటించాలన్నారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్,ఎంఈఓ 2 నారాయణ,ఇన్చార్జి హెచ్ ఎం.శ్రీకాంత్ శర్మ,స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సురేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

